జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 29 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 174 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సికింద్రాబాద్, తిరుపతి మధ్య వందేభారత్

### 20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య

హైదరాబాద్,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్–తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి

మిగతా1 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు

హైదరాబాద్,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది.

మిగతా 2లో..




# జనజీవనం ఉక్కిరిబిక్కిరి

## అల్పపీడనంతో అతలాకుతలం

- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్టులకు గండ్లు.. రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదాపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

నిజామాబాద్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్టు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత

మిగతా 12లో..



## కామారెడ్డి జిల్లాను ముంచెత్తిన వరద

### రిస్క్ టీంతో వరదల్లో చిక్కుకున్న వారినీ కాపాడుతున్న పట్టణ సీఐ నరహరి

### హౌసింగ్ బోర్డ్ కాలనీలో సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కు కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు ( ఇవి గతంలో చెరువులు, కుంటలు ) పూర్తిగా ఆతులం కుతులం అయింది.పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల డ్రైనేజీలు పొంగి పోలడంతో పొర్లాడంతో రోడ్లు

మిగతా 12లో..

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

### మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం

- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే



పెద్దపల్లి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 2లో..

## వరద బాధితులను ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు
- వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి
- మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

మెదక్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన

మిగతా 12లో..

## నిండుకుండలా మానేరు జలాశయం

- మిడ్‌మానేరులోకి భారీగా వరదనీరు
- జంటజలాశయాలకు భారీగా వరద
- హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత
- నిండుకుండలా హుస్సేన్ సాగర్
- ఖమ్మంలో పొంగుతున్న వాగులు
- కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- మరో రెండ్రోజులు వర్షాలకు ఛాన్స్

కరీంనగర్,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో మానేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నర్మాల వద్ద ఎగువ మానేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో దిగువకు వరద నీటిని విడుదల చేశారు. మరోవైపు మిడ్ మానేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మధ్య మానేరు 17 గేట్ల నుంచి 33 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు

మిగతా 2లో..

# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దిశగా మారాలి



- జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలంగాణ నిలవాలి
- క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో మనవైపే చూడాలి
- గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు
- అన్ని రకాల వసతులు, బడ్జెట్ కేటాయింపులకు సిద్ధం
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు సమావేశంలో సీఎం రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ–సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ–రంగంలో ఉండాలనికోరుకుం టున్నారని... అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశంకల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, –ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు–బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు–ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్

మిగతా 2లో..

## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచన
మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ నేతల పర్యటన
వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ
సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం కావడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్ నుంచి ఖమ్మం దాకా పలు

మిగతా 12లో..

## ఎన్‌హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

భారీ వర్షలతో పలుచోట్ల కొట్టుకుపోయిన రోడ్డు
వాహనాలను దారి మళ్లించినట్లు వెల్లడి

హైదరాబాద్, ఆదిలాబాద్ మధ్య రాకపోకలకు అంతరాయం
జాతాయ రహదారులు దెబ్బ తినడంతో పలు సూచనలు
పలురైళ్లు రద్దు.. మరికొన్నింటి దారిమళ్లింపు

హైదరాబాద్ఆగస్టు 28(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో పలుచోట్ల

మిగతా 12లో..

# సోయా.. గయా..

## పూత లేదు ఖాతా లేదు

- నకిలీ విత్తనాలకు కేరాఫ్ ఇచ్చోడ
- సోయా విత్తనం వేస్తే మొక్కనే మిగిలింది
- నకిలీ విత్తనాలపై పట్టింపు కరువు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు



అధికారుల నిర్లక్ష్యం, అసమర్థ త వల్ల ఖరీఫ్ కాలంలో రైతులు తీవ్రంగా నష్టపోతునే ఉన్నారు. సాయా విత్తనం వేసి రెండు నె లలు గడిచినా మొలకెత్తని సం ఘటన మరువక ముందే మరో నకిలీ విత్తనాల ఘటన వెలు గు చూసింది. పంట ఏపుగా పె రిగిందని దిగుబడి కూడాఎక్కు వగానే వస్తుందని ఆశ పడ్డ ఆ రైతు సంతోషం దుఃఖం గా మా రింది.

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28(ప్రజాజ్యోతి): అరుగాలం శ్రమించి చె మ టోడ్చి వేసిన పంట చేతికి రాక పోవడం, కళ్ల ముందే ఎం డిపో వడంవల్ల తీవ్రంగా నష్ట పోవడంతో పాటు శ్రమ పూర్తి గా వృదా అవుతుందని ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని ఎంత మొ త్తుకున్న ప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించక పోవ డం, నకిలీ విత్తనాలపై కన్నెత్తి చూడక పోవడంతో రైతులు ఆ విత్తనాలను కొనుగోలు చేసి వి త్తి తీవ్రంగా

మిగతా 12లో..

# సంపాదకీయం

## కేసుల విచారణ.. తీర్పుల్లోనూ గడువు విధించాలి !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్ధం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ దిశగా మారాలి

మొదటిపేజీ తరువాయి..

యూనివర్సిటీని ఏర్పాటు- చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు-, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు- కల్పించామని సీఎం తెలిపారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభనియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలోఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు.

## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

మొదటిపేజీ తరువాయి..

గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు.

## సికింద్రాబాద్, తిరుపతి మధ్య వందేభారత్

మొదటిపేజీ తరువాయి..

పెరగనుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుం డగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు-లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు- మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు. సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇండోర్-నాగ్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు-లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు- రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు-లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

మొదటిపేజీ తరువాయి..



ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గోని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.

## నిండుకుండలా మానేరు జలాశయం

మొదటిపేజీ తరువాయి..

విడుదల చేస్తున్నారు. సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణశాఖ వెల్లడించింది. సిద్దిపేట, మెదక్, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో నేడు, రేపు తెలంగాణలో భారీవర్షాలు కురిసే అవకాశముంది. నేడు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ తెలిపింది. నేడు ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. రెడ్రోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు జంట జలాశయాలను నిండుకుండలా మార్చాయి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. చేవెళ్ల, వికారాబాద్, మొయినాబాద్, మోమిన్‌పేట, చిలుకూరు వంటి మండలాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలాశయాలకు గణనీయంగా ఇన్‌ఫ్లో పెరిగింది. హిమాయత్ సాగర్‌కు ప్రస్తుతం సుమారు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మూడు గేట్లు- ఎత్తి, 2,300 క్యూసెక్కుల వరద నీటిని మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో ఉస్మాన్ సాగర్‌లోనూ భారీగా నీరు చేరుతోంది. ఈ జలాశయానికి సుమారు 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు నాలుగు గేట్లు- ఎత్తి 2,106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించుకునేలా సూచనలు చేస్తున్నారు. వరదనీటి విడుదల కారణంగా తక్కువ ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. ఇక జంట జలాశయాల్లో వరద నీరు కొనసాగుతున్న పరిస్థితి ఇంకా రెండు రోజుల పాటు- కురిసే వర్షాలపై ఆధారపడి ఉండనుంది. వర్షాల తీవ్రత అలాగే ఉంటే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని జంట జలాశయాల పరిస్థితిని అధికారులు సమీక్షిస్తూ, నిరంతరంగా పర్యవేక్షిస్తున్నారు. వరద నీటిని సురక్షితంగా వదులుతూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు.


# VILIN BIO MED LIMITED

**(CIN: L24230TG2005PLC046689)**
**Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.**
**e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843, Website: www.vilinbiomed.co.in**

Recommendations of the Committee of Independent Directors **("IDC")** on the Open Offer to the Public Shareholders of VILIN BIO MED LIMITED **("Target Company")** under Regulation 26(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 and subsequent amendments thereto **("SEBI (SAST) Regulations, 2011")**

| | | |
|---|---|---|
| 1. | Date | 27.08.2025 |
| 2. | Name of the Target Company ("TC") | VILIN BIO MED LIMITED |
| 3. | Details of the Offer pertaining to Target Company | The Offer is made by the Acquirers and the PAC in terms of Regulations 3(1) and 4 of SEBI (SAST) Regulations, 2011 36,27,000 (Thirty Six Lakhs Twenty Seven Thousand only) fully paid-up equity shares of face value of ₹10/- each ("Equity Shares") representing the 26% of the Voting Share Capital at a price of ₹23.40 per Equity Share from the eligible Public Shareholders of the Target Company in terms of SEBI (SAST) Regulations, 2011. The Public Announcement ("PA") dated March 27 2025 read with corrigendum given of April 04th 2025; (b) The Detailed Public Statement ("DPS") dated April 04, 2025;<br>(c) The Draft Letter of Offer ("DLOF") dated April 15, 2025 and (d) The Letter of Offer ("LOF") dated August 18, 2025 have been issued by AFCO Capital India Private Limited , the Manager to the Open Offer on behalf of the Acquirers and the PAC. |
| 4. | Name of the Acquirers and PAC with the Acquirers | Acquirers:<br>1. Allu RamaKrishna Reddy<br>2. Venna Prasanna Lakshmi<br>3. Julakanti Naga Avinash Reddy<br>4. Maddula Jwala Veeravenkata Panduranga Praneeth<br>5. Adi Mohan Rao<br>6. Shankar Reddy Katireddy<br>7. Kundoor Karunakar Reddy<br>8. Sharaz Shaik PAC:<br>9. Ramiza Shaik<br>10. Shaik Sharaf |
| 5. | Name of the Managers to the Offer | AFCO CAPITAL INDIA PRIVATE LIMITED<br>(SEBI REGISTRATION NUMBER:INM000012555) |
| 6. | Members of the Committee of Independent Directors | 1. GIRISH MUKTEVI- Chairman<br>2. SASIKANTH PARITALA- Member<br>3. VEERAIAH CHOWDARY KOLLA - Member |
| 7. | IDC Member's relationship with the TC (Director, equity shares owned, any other contract/relationship), if any | IDC members are Independent Directors on the Board of the Target Company. None of them have any equity holding in the Target Company. None of them have entered into any other contract or have other relationship with the Target Company. |
| 8. | Trading in the equity shares/other securities of the TC by IDC Members | No trading in the Equity Shares/other securities of the Target Company has been done by any of the IDC Members during the period of 12 months prior to the PA dated MARCH 27, 2025 and till the date of this recommendation. |
| 9. | IDC Member's relationship with the Acquirers (Director, equity shares owned, any other contract / relationship), if any | Acquirers are individuals. IDC Member's do not have any relationship with the Acquirers in their personal capacities. |
| 10. | Trading in the Equity Shares/other securities of the Acquirers by IDC Members | Not Applicable as Acquirers are individuals |
| 11. | Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable | IDC is of the opinion that Offer Price of [illegible]23.40/- offered by the Acquirers and the PAC is in accordance with the regulations prescribed under SEBI (SAST) Regulations, 2011 and is fair and reasonable. |
| 12. | Summary of reasons recommendation | IDC has perused the PA, the DPS and LOF issued on behalf of the Acquirers and the PAC:<br>Based on the review of PA, DPS and LOF, the IDC is of the opinion that the Offer Price of Rs.23.40/- per Equity Share for Public Shareholders offered by the Acquirers and the PAC (which is more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the SEBI (SAST) Regulations, 2011 and prima facie appears to be justified.<br>However, IDC would like to draw attention of the shareholders that post the public announcement dated March 27,2025, the share price of the Company has increased, and the current share price is higher to the Offer Price.<br>However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.<br>Recommendation of IDC as submitted to stock exchanges may be accessed at the website of the Target Company. |
| 13. | Disclosure of voting pattern of the IDC | The recommendations were unanimously approved by the members of the IDC present at the meeting held on August 27, 2025. |
| 14. | Details of Independent Advisors, if any | None |
| 15. | Any other matter(s) to be highlighted | None |

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contained in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the Target Company under the SEBI (SAST) Regulations, 2011.

**FOR AND ON BEHALF OF COMMITTEE OF INDEPENDENT DIRECTORS OF**
**M/S. VILIN BIO MED LIMITED**
**Sd/- GIRISH MUKTEVI**
**CHAIRMAN COMMITTEE OF INDEPENDENT DIRECTOR**
**DIN: 10709464**
**Place: Hyderabad**
**Date: August 27, 2025**



**PRE-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(7) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, ("SEBI (SAST) REGULATIONS") FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF**

# VILIN BIO MED LIMITED

**(CIN: L24230TG2005PLC046689)**
**Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.**
**e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843, Website: www.vilinbiomed.co.in**

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 36,27,000 (THIRTY SIX LAKHS TWENTY SEVEN THOUSAND ONLY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- EACH ("EQUITY SHARES") REPRESENTING THE 26% OF THE VOTING SHARE CAPITAL OF VILIN BIO MED LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF TARGET COMPANY, AT A PRICE OF ₹23.40/- (RUPEES TWENTY THREE RUPEES AND PAISA FORTY ONLY) ('OFFER PRICE') PER FULLY PAID UP EQUITY SHARE OF RS. 10 EACH, PAYABLE IN CASH, BY ALLU RAMA KRISHNA REDDY ("ACQUIRER-1"), VENNA PRAVALLIKA ("ACQUIRER-2"), JULAKANTI NAGA AVINASH REDDY ("ACQUIRER-3"), MADDULA JWALA VEERAVENKATA PANDURANGA PRANEETH ("ACQUIRER-4"), ADI MOHAN RAO ("ACQUIRER-5"), SHANKAR REDDY KATIREDDY ("ACQUIRER-6"), KUNDOOR KARUNAKAR REDDY ("ACQUIRER-7") AND SHAIK SHARAZ ("ACQUIRER-8") (HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'ACQUIRERS') ALONG WITH RAMIZA SHAIK ('PAC 1'), SHARAF SHAIK ('PAC 2') HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'PACS') PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SEBI (SAST) REGULATIONS (THE "OPEN OFFER" OR "OFFER").**

This pre-offer advertisement **('Pre-Offer Advertisement')** is being issued by AFCO Capital India Private Limited, the Manager to the Offer **('Manager to the Offer' or 'Manager')**, for and on behalf of the Acquirers to the Public Shareholders of the Target Company in compliance with Regulation 18(7) and other applicable provisions of the SEBI (SAST) Regulations. This Pre-Offer Advertisement should be read in continuation of and in conjunction with (a) PA dated March 27, 2025; (b) the DPS dated April 04, 2025 that was published in (i) Financial Express (English) all over India; (ii) Jansatta (Hindi) all over India; (iii) Pratahkal (Marathi) in Maharashtra; and (iv) Pragyajyothi (Telugu) in Telangana State; (c) the Corrigendum to Public Announcement dated April 04, 2025; (d) DLOF dated April 15, 2025 (e) Corrigendum to the PA, DPS and DLOF published in the Newspapers on August 26, 2025 **('Corrigendum')** and (f) the Letter of Offer ("LOF") dated August 18, 2025. (The PA, DPS, DLOF and LOF are herein collectively referred to as **'Offer Document')**.

This Pre-Offer Advertisement is being published in all Newspapers in which the DPS was published.

For the purpose of this Pre-Offer Advertisement:

**(a) Identified Date'** means August 14, 2025, being the date falling on the 10th (tenth) Working Day prior to the commencement of the Tendering Period; and

**(b) Tendering Period'** means the 10 (Ten) Working Days period from Monday, September 01, 2025, to Monday, September 15, 2025 (both days inclusive) within which the Public Shareholders may tender their Equity Shares in acceptance of the Offer.

Capitalized terms used but not defined in this Pre-Offer Advertisement shall have the meanings assigned to such terms in the LOF.

The Public Shareholders of the Target Company are requested to note the following information related to the Offer:

1. **Offer Price:** The Offer Price is ₹ 23.40 (Rupees Twenty Three and paisa Forty only) per fully paid-up Equity Share. The Offer price will be paid in cash in accordance with Regulation 9(1)(a) of the SEBI (SAST) Regulations, 2011 and subject to terms and conditions mentioned in PA, the DPS, DLOF and LOF. There has been no revision in the Offer Price.
2. **Recommendations of the Committee of Independent Directors ('IDC'):** The recommendation of IDC was approved on Wednesday, August 27, 2025 and published on Thursday, August 28, 2025, in the same Newspapers where DPS was published. The IDC is of the opinion that the Offer Price to the Public Shareholders of the Target Company is fair and reasonable in terms of the SEBI (SAST) Regulations. However, the Public Shareholders of the Target Company should evaluate the Open Offer and market performance of the Target Company's Equity Shares and make their own informed decisions with respect to the Open Offer.
3. **Other details of the Offer:**

3.1 The Open Offer is being made under Regulation 3(1) and 4 of the SEBI (SAST) Regulations to the Public Shareholders of the Target Company.

3.2 This Offer is not a competing offer in terms of Regulation 20 of the SEBI (SAST) Regulations. The Offer is not conditional upon any minimum level of acceptance in terms of Regulation 19(1) of SEBI (SAST) Regulations.

3.3 The Letter of Offer dated August 18, 2025 ('LOF') has been dispatched on August 22, 2025, to all the Public Shareholders of the Target Company whose names appeared in the register of members on August 14, 2025, the Identified Date. It is clarified that all Public Shareholders (even if they acquire Equity Shares or if they become shareholders of the Target Company after the Identified Date) or those who have not received the LOF are eligible to participate in the Offer (except the Acquirers, Seller and Promoters and Promoters Group of the Target Company).

3.4 Public Shareholder may participate in the Offer by approaching their Selling Broker and tender the Equity Shares in the Offer as per the procedure mentioned in the LOF.

3.5 Public Shareholders of the Target Company may download the LOF from the website of SEBI (www.sebi.gov.in), NSE (www.nseindia.com), Manager to the Offer (www.afcogroup.in) or obtain a copy of the same from Bigshare Services Private Limited **('Registrar to the Offer')** on providing suitable documentary evidence of holding of the Equity Shares of the Target Company.

3.6 In case of non-receipt/non-availability of the LOF/Form of Acceptance-cum-Acknowledgement, Public Shareholder may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder(s), stating name, address, number of shares held, client ID number, DP name, DP ID number, number of Equity Shares being tendered and other relevant documents as mentioned in the LOF. Such Public Shareholders have to ensure that their Equity Shares are transferred in an off-market mode to the Escrow Demat Account before the closure of the Offer.

4. **The procedure for tendering the Equity Shares in the Offer is as below:**

**4.1 In case the Equity Shares are in dematerialised form:** An eligible person may participate in the Offer by approaching their Selling Broker and tender Equity Shares in the Open Offer as per the procedure mentioned in paragraph 8.3 on page no. 43 of the LOF.

**4.2 In case the Equity Shares are in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Offer by approaching their respective Selling Broker along with a complete set of relevant documents in the manner as set out in paragraph 8.3 on page no. 43 of the LOF.

5. In terms of Regulation 16(1) of SEBI (SAST) Regulations, 2011, the DLOF had been submitted to SEBI on April 15, 2025. The final observations letter bearing reference no. SEBI/HO/CFD/CFD-RAC-DCR-2/P/OW/2025/0000021734/1 from SEBI was received on August 12, 2025 in terms of Regulation 16(4) of the SEBI (SAST) Regulations, 2011 and the observations have been duly incorporated in the LOF and disclosed in the Corrigendum.
6. **Material changes:** Public Shareholders are requested to refer to the Corrigendum for material changes from the date of the PA.
7. **Details regarding the status of the Statutory and other approvals:** As on the date of the LOF, there are no statutory or other approvals required by the Acquirers to complete this offer. However, in case any such statutory approvals are required by the Acquirers at a later date before the expiry of the Tendering Period, this Offer shall be subject to such approvals, and the Acquirers shall make the necessary applications for such statutory approvals.
8. **The tentative schedule of major activities relating to the offer is set forth below**

| Tentative Activity Schedule | Day and Date* | REVISED Day and Date (1) |
|---|---|---|
| Issue Date of the Public Announcement | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| Publication date of the Detailed Public Statement in the Newspapers | Friday, April 04, 2025 | Friday, April 04, 2025 |
| Last date for filing the Draft Letter of Offer with SEBI | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| Last date for Competing Offer(s) (2) | Wednesday, April 30, 2025 | Wednesday, April 30, 2025 |
| Last date for receipt of comments from SEBI on the Draft Letter of Offer | Thursday, May 08, 2025 | Tuesday, August 12, 2025 (3) |
| Identified Date (4) | Tuesday, May 13, 2025 | Thursday, August 14, 2025 |
| Last date for dispatch of the Letter of Offer to the Public Shareholders of the Target Company whose names appear on the register of members on the Identified Date | Tuesday, May 20, 2025 | Friday, August 22, 2025 |
| Last date for publication of the recommendations of the committee of the Independent Directors of the Target Company to the Public Shareholders for this Offer in the Newspapers | Friday, May 23, 2025 | Thursday, August 28, 2025 |
| Last date for upward revision of the Offer Price and/or the Offer Size | Monday, May 26, 2025 | Thursday, August 28, 2025 |
| Last date of publication of opening of Offer public announcement in the Newspapers | Monday, May 26, 2025 | Thursday, August 28, 2025 |
| Date of commencement of Tendering Period | Tuesday, May 27, 2025 | Monday, September 01, 2025 |
| Date of closing of Tendering Period | Tuesday, June 10, 2025 | Monday, September 15, 2025 |
| Last date for publication of post-offer public announcement in the newspapers in which this DPS has been published | Tuesday, June 17, 2025 | Monday, September 22, 2025 |
| Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders | Tuesday, June 24, 2025 | Monday, September 29, 2025 |
| Last date for filing the post Offer report with SEBI | Tuesday, July 01, 2025 | Tuesday, October 07, 2025 |

***Notes:***

*(1) To clarify, the actions set out above may be completed prior to their corresponding dates subject to compliance with the SEBI (SAST) Regulations.*

*(2) There had been no competing offer to the Acquirer's offer.*

*(3) Actual date of receipt of SEBI's final observations.*

*(4) The Identified Date is only for the purpose of determining the names of the Shareholders as on such date to whom the LOF shall be sent. It is clarified that all Public Shareholders holding Equity Shares are eligible to participate in the Open Offer at any time before the Offer Closing Date, subject to the terms and conditions mentioned in the DPS and this LOF.*

9. The Acquirers, PACs and their directors accept full responsibility for the information contained in this Pre-offer Advertisement (other than such information as has been obtained from the public sources or provided by or relating to and confirmed by the Target Company) and undertake that they are aware of and will comply with their obligations under the SEBI (SAST) Regulations in respect of this Offer.

| ISSUED ON BEHALF OF THE ACQUIRERS BY THE MANAGER TO THE OFFER | REGISTRAR TO THE OPEN OFFER |
|---|---|
| **AFCO CAPITAL INDIA PRIVATE LIMITED**<br>604-605, Cosmos Plaza, J.P Road,<br>Near D.N Nagar Metro<br>Station, Andheri (West), Mumbai-400053<br>**Tel:** 022-26378100; Fax: +91 22 2282 6580<br>**Contact Person:** Mr. Atul B Oza / Ms. Nikita Bansal<br>**E-mail:** capital@afcogroup.in;<br>**website:** www.afcogroup.in<br>**SEBI Registration Number:** INM000012555 | **BIGSHARE SERVICES PRIVATE LIMITED**<br>Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093<br>**Tel:** 022 - 62638200 **Fax:** 022- 62638299<br>**Email:** openoffer@bigshareonline.com<br>**Investor Grievance Email:** investor@bigshareonline.com<br>**Website:** www.bigshareonline.com<br>**Contact Person:** Maruti Eate<br>**SEBI Registration No.:** INR000001385 |

10. The Pre-Offer Advertisement would also be available on the SEBI website at www.sebi.gov.in and on the website of the Manager to the Offer at www.afcogroup.in.

**Date: August 27, 2025**
**Place: Hyderabad**

## ఎడతెరిపి లేకుండా కురిసిన వాన


- చెరువులను తలపించిన రహదారులు
- నీట మునిగిన పంట పొలాలు





**జన్నారం, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండలంలో బుధవారం మధ్యాహ్నం నుండి గురు వారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లాయి.ప్రధాన రహదారులు చెరువులను తలపిం చాయి. మండలంలోని పలు గ్రామా లలో పంట పొలాలు నీట ముని గాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మండల కేంద్రంలోని రామాలయం వద్ద, స్టేట్ బ్యాంకు వద్ద, సినిమా హాల్ మూలమలుపు వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద, ధర్మారం వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ముఖ్యంగా శ్రీలంక కాలనీ రహదారులు మొత్తం నీటితో నిండి ఇళ్లలోకి నీరు చేరడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు.రొటిగూడ గ్రామం మధ్యలో ఉన్న లో లెవెల్ వంతెన పైనుండి భారీగా నీరు ప్రవహించడంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో నదీ సమీపంలో ఉన్న ధర్మారం,బాదంపెల్లి, చింతగూడ, రాంపూర్, తిమ్మాపూర్ , పలు గ్రామాల పంట పొలాలు నీట మునిగాయి. గురువారం ఉదయం 10 తర్వాత వర్షం తగ్గుముఖం పట్టడంతో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ నీట మునిగిన పంట పొలాలను,పలు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


## ప్రమాదవశాత్తు కడం కాలువలో పడి ఒకరు మృతి





**జన్నారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** ప్రమాదవశాత్తు కడం కాలువలో పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొర్రిగూడ గ్రామం బంగ్యా నాయక్ తండాకు చెందిన బాధవత్ గంగాధర్ 25 బుధవా రం రోజున కూలీ పనుల నిమిత్తం వెళ్లి సాయంత్రమైన ఇంటికి తిరిగి రాకపోయేసరికి వాళ్ళ కుటుంబ సభ్యులు వెతకగా గురువారం ఉదయం 8 గంటల సమయంలో మొర్రిగూడ గ్రామంలోని కడం కెనాల్ 12వ డిస్ట్రిబ్యూ టరీ పిల్ల కాలువలో చనిపోయి ఉన్నాడని, మృతుడు కూలీ పనులకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో అధికంగా వర్షం కురవడం వలన ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి మరణించాడని, మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మాట్లాడుతూ భారీ వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటకు రావద్దని సూచించారు.

## వర్షాలపై మంత్రి జూపల్లి సమీక్ష



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 28, (ప్రజాజ్యోతి) :** గత రెండు రోజుల నుంచి మళ్లీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్న నేప థ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మరోసారి సమీక్షిం చారు. ఉమ్మడి జిల్లాలో వర్షాలపై ఉన్నతాధికారులను ఆరా తీశారు. పంట నష్టం ఇత ర ఆస్తుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వర్షా లు ఎక్కువగా కురుస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్ట ర్ లను మంత్రి జూపల్లి కృష్ణా రావు అప్రమత్తం చేశారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై ఆసిఫాబాద్, ఆదిలా బాద్, నిర్మల్, మంచిర్యాల జి ల్లాల కలెక్టర్ లతో ఫోన్ లో మాట్లాడారు. ఎక్కడెక్కడ వ ర్షాలు అధికంగా కురుస్తున్నాయి...? జిల్లాల్లో వరద పరిస్థి తులు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్ర జలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అం దుబాటులో ఉండాలని, దిశా నిర్దేశం చేశారు. ఒకవేళ అధిక వర్షాలు పడితే ఎలాంటి పరిస్థి తినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మరోవైపు రైతులకు యూరియా సరఫరా ఎలా చేస్తున్నారు...? కొరత ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపుల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చేలా అధికారులను అప్రమ త్తం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ నాలుగు మండలాల్లో హెవి రెయిన్ ఫాల్ ఉందని, జైనథ్, సాత్నాల, మావల అదిలాబాద్ టౌన్‌లలో ఎక్కువగా కురుస్తుందని తెలిపారు. జైనథ్‌లో ఇళ్లలోకి నీరు చేరిం దని, ప్రజలను అక్కడి నుండి వేరే ప్రాంతానికి షిఫ్ట్ చేయడం జరిగిందని, వారికి ఫుడ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తరో డలో లైన్ బ్రిడ్జి ఓవర్ ఫ్లో అవు తుండటంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా మళ్లించడం (డై వర్షన్) చేయడం జరిగిందన్నారు. అధికారులు అందరూ అప్ర మత్తంగా ఉన్నారని పేర్కొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 28 ఆగస్టు :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి. బజార్హత్నూర్ స్థానిక గ్రామంలో 17 గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపరించారు మరియు బజార్హత్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో 40 గా అంచనా. గణేష్లు ప్రతిష్టాపన చేసి ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని అందరూ తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి దోషాలు జరగకుండా పూర్తి అయ్యేటట్లు మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూజలు నిర్వహించాలని అన్నారు. పోలీస్ శాఖ సూచించిన మేరకు బజార్హత్నూర్ ఎస్సై సంజయ్ కుమార్. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మండపాల వద్ద నిర్వాహకులు యువత. పోలీసు వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదే రీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని. మరియు డీజే లు పెట్టడం పర్మిషన్ లేదు కాబట్టి ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు నిమజ్జన శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సమయం రాత్రి 12 లోపు నిర్వహించుకోవాలని అన్నారు. వాగుల వద్ద జాగ్రత్తలు పాటించాలి ఎందుకనగా భారీ వర్షాలు కురవడం వల్ల నీరు ఎక్కువగా వాగు వంకల్లో పారడం వలన జాగ్రత్తలు పాటించాలి. అత్యవసర సమయంలో పోలీసులను సంప్రదించాలని. 100 కు కాల్ చేయాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల బాధ్యత అని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## భారీ వర్షాలతో పట్టణ వాడల్లో జలమయం







**ఖానాపూర్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** గత రెండు రోజులుగా కురు స్తున్న భారీ వర్షాలకు వరదలు సంభవించి ఖానాపూర్ పట్టణంలోని పలు వాడల్లో మురికి కాలువలు నిండి పొంగిపొర్లి జలమయం అయ్యాయి ఈ మేరకు పట్టణంలోని హైటెక్ సిటీ కాలనీలో గల రెంకొని వాగు తెగిపోయి ఆ ప్రాంతంలో గల మైనార్టీ హైస్కూల్ కళాశాల కు రాకపోకలు స్తంభించిపోగా విద్యార్థులకు తాత్కాలిక సెలవులు ప్రకటించారు పట్టణ సరిహద్దు మస్కాపూర్ శివారులోని మధురానగర్ కాలనీలో రోడ్లు వాగులను తలపించగా పట్టణంలోని జెకె నగర్ సరిహద్దుల్లో నీరు చేరడం వల్ల అక్కడ గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల కళాశాలకు విద్యార్థులను ఇళ్లల్లోకి పంపించి తాత్కాలికసెలవులు ప్రకటించారు. విద్యానగర్ నుండి తర్లపాడు వెళ్లే మధ్యలో వెంకొని వాగు పొంగిపొర్లి రాకపోకలు నిలిచిపోయాయి పట్టణంలోని శ్రీధర్ నగర్ ప్రాంతంలో గల గోదావరి నదిలో శ్రీరామ్ సాగర్ సదర్ మార్ట్ ద్వారా నీళ్లు వదలడంతో ఉప్పొంగి గోదావరి ప్రాంతంలో గల వైకుంఠధామాలు పూర్తిగా మునిగి పోయాయి ఈ ప్రాంతాన్ని స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ సిబ్బంది సందర్శించారు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ సిబ్బందిచే పలు కాలనీలను సందర్శించి అప్పటికప్పుడు తాత్కాలిక సదుపాయాల్ని కల్పించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాగు ప్రవాహం వద్దపోలీస్ పహారా
- దన్నూరు బి వంతెన పైనుండి ఉధృతంగా ప్రవాహం
- తెగిపోయే ప్రమాదంలో వంతెన
- వంతెన పరిస్థితిని సమీక్షించిన మండల ఉన్నతాధికారులు
- ప్రవాహం వచ్చిందా అరచేతిలో ప్రాణాలు
- అన్నివేళలా అధికారులు అందుబాటులో - బోథ్ మండల ఉన్నతాధికారులు






**బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలోని వంతెన పరిస్థితిని మండల ఉన్నత అధికారులు గురువారం పరిశీలించారు. అనంతరం అక్కడి పరిస్థితిని సమీక్షిం చారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ప్రవాహం వంతెన పైనుంచి పారి తెగిపోయే ప్రమాదానికి చేరుకుంది. అలాగే వంతెన పై గుంతలు ఏర్పాడి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. దీంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి మేమున్నామనే భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముఖ్యంగా ప్రవాహ సమయంలో బయటకు రావద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాం తాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నివేళలా అధికా రులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా వంతెన వద్ద కాపలాగా పోలీసు రెవెన్యూ సిబ్బందిని నియమించి కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు. ప్రవాహ సమయంలో ఎవరిని కూడా బయటి నుండి వచ్చే వారిని లోపలికి అనుమతించలేదు. సందర్శించిన వారిలో ఎమ్మార్వో సుభాష్ చందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎల్ రమేష్, ఎస్సై శ్రీ సాయి, ఎంపీఓ అతుల్ కుమార్, పోలీసు రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## వరద ప్రాంతాల్లో సందర్శించిన మండలాధికారుల బృందం







**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజుల కురిసిన భారీ వర్షాలకు వరదలు ప్రవహించిన దృశ్య గురువారం మండల ప్రత్యేక అధికారి జీవరత్నంతోపాటు ఎంపీడీవో రత్నాకర్ రావు ఎమ్మార్వో సుజాత సూర్యతేజ ఏఈ పంచాయతీరాజ్ సురేందర్ రిజ్వానా సురేష్ స్రవంతి గంగాదేవి పంచాయతీ కార్యదర్శులతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నగేష్ సత్యనారాయణలు ఉన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని తర్లపాడు ఎర్వచింతల్ సూర్జా పూర్ మేడమ్ పల్లిలోని సదర్ మాట్ బావా పూర్ బాదన్ కుర్తి మస్కాపూర్ అడవి సారంగాపూర్ జిల్లేడు కుంట గ్రామాల్లో తిరిగి వరద ముంపుకు ఇళ్లలోకి నీళ్లు వచ్చిన వాళ్ళని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉంచి భోజన సదుపాయాన్ని కల్పించారు.

పూర్తిగా కూలిన శీతలమైన ఇండ్లను పరిశీలించారు. శ్రీరామ్ సాగర్ నుండి నీటిని వదలడంతో సదర్ మాట్ నిండుకుండలా మారడంతో సందర్శకుల తాకిడి మొదలైంది దీంతో అధికారులు ముందస్తు చర్యగా సందర్శకుల్ని వెళ్లకుండా దిగ్ బ్బంధం చేశారు ఇంకా రెండు రోజులపాటు మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ప్రమాదా బారిన పడకుండా మెలగాలని అధికార బృందం కోరింది.

## ఆగి ఉన్న పోలీసు వాహనాన్ని ఢీ కొట్టిన కంటైనర్ వాహనం

### జైనథ్ సిఐ, వాహనం డ్రైవర్‌కి గాయాలు





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర ఆదిలాబాద్ సరి హద్దుల్లో ఉన్న పెన్ గంగా బ్రిడ్జి, డొల్లారా గ్రామం వద్ద పోలీసు విధులు నిర్వర్తిస్తుం డగా ఆగి ఉన్న వాహనాన్ని వెనుక నుండి కంటైనర్ లారీ ఢీకొట్టగా, వాహ నంలో కూర్చుని ఉన్న జైనథ్ సిఐడి సాయినాథ్, వాహనం బయట ఉన్న డ్రైవర్ షబ్బీర్‌కు గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. అందిస్తుండగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హు టాహుటిన ఆసుపత్రికి చేరుకొ ని ఇద్దరిని పరిశీ లించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డికి పర్యవేక్షించే బాధ్యత లని అప్పగించి ఎలాంటి అత్య వసర పరిస్థితి నెలకొన్నా మెరు గైన సేవల నిమిత్తం సమాచారం అందించి ఉత్తమమైన వై ద్య చికిత్సలను అందించేలా పర్యవేక్షించాలని సూచించారు. సీఐని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఉమ్మడి జైనథ్ మండలం సీఐ సాయినాథ్‌ను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరా మర్శించారు. డొలారాజాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్ర మాదంలో గాయపడ్డ సీఐ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్న విషయాన్ని తెలుసు కున్న ఎమ్మెల్యే గురువారం ఆ స్పత్రికి వెళ్లి సీఐ ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకున్నారు. సీఐతో పాటు గాయపడ్డ డ్రైవ ర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ను అడిగి తెలుసుకున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి



**జన్నారం, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన్నారం మండల తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం రోజున మండలంలోని చింత గూడ,తపాలపూర్, రోటీ గూడ గ్రామాలను సందర్శించారు.రోటి గూడ గ్రామంలోని లో లెవెల్ వంతెన పై నుండి నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు బంద్ కావడంతో అక్కడికి వెళ్లి సందర్శించి పలు సూచనలు చేశారు. అక్కడినుండి చింతగూడ మరియు గోదావరి నది ఉధృతం గా ప్రవహిస్తుండడంతో సమీపంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయని తెలుసుకొని అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, కడం ప్రాజెక్టులు గేట్లు తెరవడంతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకండని, కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని తెలిపారు. చిన్నపిల్లలను ఇంట్లో నుండి బయటకు రానివ్వకుండ చూసుకోవాలని అన్నారు.

## మండపాల్లో కొలువుదీరిన ఘననాథులు





**జన్నారం, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి) :** వినాయక చవితి సం దర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండ పాల్లో గణనాథులు కొలువుదీ రారు. నిర్వాహక కమిటీ వారు అందంగా అలంకరించిన మండ పాల్లో ఘననాథులు కొలువుదీ రారు. యువకులు, వివిధ సం ఘాల ప్రతినిధులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వర్షం పడి ఇబ్బంది చేసినా గాని నిర్వాహకులు ఉత్సాహంగా గణేశుడి విగ్రహాలను తీసుకెళ్లి మండపాల్లో ఉంచారు. మండల ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి,అందంగా అలంకరించిన మండపం పలువురిని ఆకట్టుకుంది. వేద పండితుడు గుండి సత్తయ్య శర్మ ఆధ్వర్యంలో అర్చన, అష్టోత్తరాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు కార్యక్రమంలో పాల్గొని గణనాధుడి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా గోదరి కరుణాకర్



**జైపూర్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసి పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైపూర్ మండలంలోని సాగర్ రావు బిల్డింగ్ లో గురువారం పాత్రికేయులందరూ సమావేశమై మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గోదరి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి కుర్రె శ్రీకర్, ఉపాధ్యక్షులుగా కాట్కూరి తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా కోశాధికారి సోదరి దుర్గ ప్రసాద్, సలహాదారుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రామగిరి రాము, మోతె సాయి బాబా, పులి మధునేష్, మంతెన సతీష్‌లను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంలో వారిని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు,సభ్యులందరం కలిసి ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుదామని పేర్కొన్నారు. అంతే కాకుండా పాత్రికేయుల ఆధ్వర్యంలో మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## నల్ల బ్యాడ్జిలతో నిరసన

**కోల్ బెల్ట్ (ఆర్కేపీ) ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్ లో టీబీజీకేఎస్ పిట్ సెక్రటరీ డబ్బేటి సంతోష్ ఆధ్వర్యంలో జేటిఓ రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. రామకృష్ణాపూర్ సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపి సింగరేణి సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం కార్మికులకు అందజేయాలని, ఆదాయ పన్ను రద్దు చేసి,అలవెన్స్ పై ఆదాయపన్ను యాజమాన్యం చెల్లించాలని,వేలం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలని,ఆనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలని, 35 నుండి 45 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యజమాన్యం వారిలో టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ లేని వారిని విజిలెన్స్‌కు పంపడాన్ని నిలిపి వేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని జేటిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసర్ల శంకర్, సంపత్, రవి, శంకరయ్య, మల్లేశ్, రాజు, రమేష్, రాజేంద్ర ప్రసాద్,శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టి గణనాథుని పూజలు



**గద్వాల ఆగస్టు27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మట్టి వినాయకున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ నిర్వహించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు ఆరోగ్యంగా,సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించారు.సకల విఘ్నాలు తొలగించే విఘ్నే శ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.మట్టి వినాయకులను పూజించడం వల్ల చెరువులు, జలాశయాలు కలుషితం కావని,మట్టి వినాయకులను పూజించడం మన సంస్కృతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో భూపాల్ రెడ్డి, తహశీల్దార్ వీర భద్రప్ప, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఎంపీడీఓ చెన్నయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక అవతారంలో గణనాథుడు







**గద్వాల ఆగస్టు 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గణనాథుడు వివిధ రూపాలలో భక్తులను అలరిస్తూ పూజలందుకుంటున్నాడు.జోగులాంబ గద్వాల పట్టణ కేంద్రంలోని రాజ వీధి నందు శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్య గద్వాల చీరలు మగ్గంపై నేస్తూ చేనేత కార్మికుడిగా తయారుచేసిన చీరలను విక్రయిస్తున్న అవతారంలో గణనాథుడు కొలువు తీరీ నేతన్నలకు అండగా ఉంటానని చెబుతూ,వినాయక చవితి సందర్భంగా భక్తులను అలరిస్తున్నాడు.పద్మశాలి పట్టణ సేవా సంఘం అధ్యక్షులు నామాల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి చిలువేరి సాయిబాబా,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అక్కల కుమార్,ప్రధాన కార్యదర్శి బిజ్జి లక్ష్మీనారాయణ,పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## బిల్లులు వసూలు చేసే సిబ్బందికి తనిఖీ చేసే బాధ్యతలు





**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటి టాక్సు నల్ల బిల్లులు ప్రతిరోజు వసూలు చేసే సిబ్బందికి మున్సిపల్ అధికారులు వారికి ప్రతిరోజు హాస్టల్ కు వెళ్లి అక్కడ విద్యార్థులు తినే ఆహారాలను సామాగ్రిని తనిఖీ చేయాలని అదేంచారు. గురువారము ఆ సిబ్బంది హాస్టల్ కి వెళ్లి అక్కడ విద్యార్థులు చేస్తున్న టిఫిన్ ను అలాగే సామాగ్రిని తనిఖీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పత్రికా విలేకరులు అక్కడికి వెళ్లి వారిని అడగగా మాకు పై అధికారి ప్రతిరోజు హాస్టల్ ను తనిఖీ చేయాలని చెప్పడం జరిగిందని వారు తెలిపారు. వారు కేవలం కాంట్రాక్టు కింద పని చేసే సిబ్బందికి హాస్టల్ పని చేసే అధికారం వారికి ఎక్కడిది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారు ఏమైనా అధికారుల ఎలా అని ప్రజలు ఆడుతున్నారు. మున్సిపల్ అధికారులు తనిఖీ చేయడానికి వెళ్లకుండా కేవలం పనిచేసే సిబ్బందిని తనిఖీకి చేయడానికి పంపడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకముందు అలా జరగకుండా ఉండేందుకు వారు చేసే పనిని వారికి అప్పగించాలని అధికారులు వెళ్లి తనిఖీ చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

## పిల్లలను రక్షించడంపై అవగాహన కార్యక్రమం



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 28:** గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం,బాల కార్మికులను నిర్మూలించడం వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ, బాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు,నష్టాలు గురించి అవగాహన కల్పించారు,బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు కావాలని అన్నారు చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని, చదువు ఒక్కటే మన భవిష్యత్తు ను మార్చగలదు అని తెలిపారు.బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది,ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు,కాబట్టి బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి అని అన్నారు.సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లుకు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు.ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు పిల్లల పైన ఆధారపడి ఉందని, అందుకు బాలల అభివృద్ధి దేశాభివృద్ధి అని పిల్లలు ఆరోగ్య వంతంగా విద్యాతో పాటుగా ఆటలలో రాణించాలని తెలిపారు, భేటీ బచావో భేటీ పడవో మరియు మహిళా సాధికారత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోష్న, మరియు సిబ్బంది సరోజ, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ జయ ప్రకాష్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్లో మౌలిక వసతులు ఎక్కడ..!

- పట్టించుకోని వార్డెన్
- ఇప్పటికీ దుప్పట్లు బెడ్లు సమకూర్చని వైనం
- తల్లిదండ్రుల నుంచి విమర్శలు అధికంగానే ఉన్నాయి



**నాగర్ కర్నూల్ ఆగస్టు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ ంలోని లింగాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహంలో మౌలిక వసతులు లేక 60 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని వార్డెన్ శివయ్య అని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి . ఇదిలా ఉండగా గత సంవత్సరం సెప్టెంబర్ మాసం నుంచి నేటి వరకు సభ్యుల బిల్లులు ఇతర బిల్లులు నేటి వరకు రాలేదని అందువల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని బీసీ విద్యార్థులు పేర్కొన్నారు. అదేవిధంగా కార్పెట్లు లేక దుప్పట్లు లేక వర్షాకాలం నేపథ్యంలో నానా అవస్థలు ఎదుర్కొంటున్నామని చిన్నారులు ఆవేదన వ్యక్తపరిచారు. కార్పెట్లో లేక కిందనే నిద్రను ఉపక్రమిస్తున్నామని వివరించారు. కాగా వార్డెన్ శివయ్య కు ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడం అదేవిధంగా నాగర్కర్నూల్ బాయ్స్ కాలేజ్ పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలోనే ఇక్కడ పట్టించుకోకపోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతోపాటు వారంలో రెండు సార్లు చికెన్ వడ్డించే క్రమంలో కూడా మూడు నాలుగు ముక్కలు తప్ప పెట్టడం లేదని విద్యార్థులు సూచించారు. మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి 100 గ్రాముల చికెన్ పెట్టాల్సి ఉండగా..? వార్డెన్లు మెనూ పాటించకపోవడం సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. బీసీ ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి సమస్యలను మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తే విద్యార్థులకు బాగుంటుంది.

## గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల, పేరూరు, గ్రామాలలో బుధవారం రాత్రి ప్రతిష్టించిన గణపతి విగ్రహాలకు స్థానిక మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డి పాల్గొని భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు చేశారు.గణపతి ఆశీర్వాదం తో ప్రజలందరూ కూడా సుఖ సంతోషంతో ఉండాలని ఆయన కోరారు.తదుపరి ఆలను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ, సుజాత శేఖర్ రెడ్డి, కృష్ణయ్య చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాను పరిశీలించిన కలెక్టర్

- భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** భూత్పూర్ మండల కేంద్రంలో రైతు ఆగ్రో సేవా కేంద్రం1, శ్రీనివాస ట్రేడర్స్ ఫర్టిలైజర్ షాపు ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం తనిఖీ చేశారు. యూరియా స్టాక్ రిజిస్టర్ల ను కలెక్టర్ పరిశీలించారు. యూరియా స్టాక్ 27 మెట్రిక్ టన్నుల చొప్పున వచ్చినట్లు రైతు ఆగ్రో సేవా కేంద్రం 1, శ్రీనివాస ట్రేడర్స్ డీలర్ కలెక్టర్ కు వివరించారు.రైతు వారి రిజిస్టర్ ను పరిశీలించి రైతు వారీ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆన్ లైన్, ఈ పాస్ యంత్రం ద్వారా సరఫరా ఓ.టి.పి జనరేట్ చేస్తున్న విధానంను పరిశీలించారు. కొన్ని సాంకేతిక సమస్యలు, సర్వర్ స్లో గా ఉండడం సమస్యలు వివరించారు. సమస్య వస్తైరైతుల వివరాలు రైతు రిజిస్టర్ లో నమోదు చేసుకొని సరఫరా చేయాలని సూచించారు. అక్కడ క్యూ లో నిల్చున్న రైతులతో మాట్లాడారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, రెండు బస్తాలు తీసుకు వెళ్లాలని స్టాక్ వచ్చిన విధంగా సరఫరా చేస్తామని వివరించారు.రైతులకు టోకెన్ లు జారీ చేసి క్రమ పద్ధతి లో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికాగులను ఆదేశించారు. వారికి త్రాగు నీరు అందించాలని, పోలీస్ అధికారుల సమన్వయం తో సరఫరా చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి యూరియా సరఫరా నిశితంగా పరిశీలించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. కలెక్టర్ తో పాటు ఎం.పి.డి.ఓ ప్రభాకర్, తహశీల్దార్ కిషన్, మండల వ్యవసాయ అధికారి మురళి, తదితరులు ఉన్నారు.

## సీసీ కెమెరాల ద్వారా
## ట్రాఫిక్ నియమాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 28 :**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్ లోని సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. అందులో గద్వాల్ పట్టణం సీసీ కెమెరాలు కామాండ్ కంట్రోల్ రూమ్ లో విసిబుల్ అవుతున్న వివరాలు,ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ విదిస్తున్న జరిమానాలు,తదితర వివరాలను సిబ్బంది ఎస్పీ కి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించిన వారికీ తప్పకుండ జరిమానాలు విధించడం తో పాటు ఆ ఏరియాలలో లా ఆర్డర్ వంటి విషయాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ,అలాగే గణేష్ ఉత్సవాలను, నిమజ్జనం జరిగే రోజులలో ఊరేగింపులను పోలీస్ కామండ్ రూమ్ ద్వారా విక్షించి లా ఆర్డర్ కు సంబందించిన విషయాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసేలా ఉండాలని అన్నారు.అలాగే పోలీస్ కామాండ్ కంట్రోల్ రూమ్, ఐటీ,సైబర్ క్రైమ్ విభాగాలలో కార్యాలయాలలో పరిసరాలను పరిశీలించి సంబంధిత టేబుల్స్, కంప్యూటర్స్ పరికరాలను నిత్యం శుభ్రపరచుకోవాలని, కార్యాలయంలోని రికార్డ్స్,పరిశుభ్రత 5ఎస్ కు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఎస్పీ వెంట డీసీ ఆర్బీ ఎస్సై స్వాతి, సీసీ లోహిత్, ఆయా విభాగాల సిబ్బంది ఉన్నారు.


## వాడవాడలా చవితి సంబరాలు



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 27:** చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఉత్సాహంగా నిర్వహించే హిందూ పండుగల్లో ముఖ్యమైన వినాయక చవితిని, వెల్దండ మండలం, పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహ ప్రతిష్టాపనతో అంగరంగ వైభవంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు గ్రామ పెద్దలు భజన బృందం యువశక్తి యువజన సంఘం సభ్యులు తదితరు పాల్గొన్నారు.

### దేవరకద్రలో
## కొలువుదిరిగిన గణపతులు
భక్తితో పూజా కార్యక్రమాలు





**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో



గణపతులు కొలువుదిరాయి. వినాయక చవితి సందర్భంగా రంగ రంగతో మంట పాలను అలంకార చేశారు. తీగలాపకట్ట, చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద, ఎస్సీ వాడలో, వాల్మీకి నగర్, గౌడ సంఘం వద్ద, పోస్ట్ ఆఫీస్ వద్ద, శివాజీ నగర్ వద్ద, ప్రభాస్ యూత్ అసోసియేషన్, రైల్వే స్టేషన్, బీసీ నగర్ కాలనీ, తెలుగు వీధి, అనుష హై స్కూల్, త పవన్ పాఠశాల, ఆరె కటిక సంఘం వద్ద, తదితర వాడలో వినాయక విగ్రహాలను బుధవారం రాత్రి మరియు గురువారం అర్చకుల చేత పూజలు నిర్వహించరు. భక్తులు కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

### అన్నదాన ట్రస్ట్‌కు విరాళం అందించిన
## కర్ణం రాజు కుటుంబ సభ్యులు



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ వెంకటేశ్వరస్వామి దైవ సన్నిధిలో గురువారం గ్రామానికి చెందిన కర్ణం రాజు కుటుంబ సభ్యులు అన్నదాన ట్రస్ట్ కు లక్ష రూపాయలు విరాళంగా ఆలయ చైర్మన్ మధుసూదన్ రావుకు అందజేశారు. వారు ఆలయంలో స్వామి వారికే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వారు కూడా పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జీఎంఆర్‌ను సన్మానించిన
## రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



**దేవరకద్ర ఆగస్టు 28 ప్రజాజ్యోతి** దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలుగా కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి బుధవారము టీపిసిసి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు ముదిరాజ్ సంఘం నాయకుడు రాజమూ రి శ్రీనివాసులు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తాను త్వరలోనే ఎమ్మెల్యే సమక్షంలో మళ్లీ కాంగ్రెస్ గుటీ కి చేరుతున్నట్లు ఆయన గురువారం ప్రజా జ్యోతి విలేఖరికి తెలిపారు. ఆయన వెంట చౌడాపూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 28 ఆగస్టు ( ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండల డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ గారికి %ూఅజూఎెం% ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు రబీ 6000 ఖరీఫ్ 6000 చొప్పున దఫాలుగా ఇస్తామన్నారు ఖరీఫ్ సీజన్ రూపాయలు 6000 రాలేదు రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలను 519191 మందిని మాత్రమే గుర్తించారు వారికి రూ311/%-% లు కోట్లు ఖర్చు అవుతుంది కానీ ఇచ్చింది 83,887 మందికి 53 కోట్లు ఆరవ వంతు మాత్రమే కూలీలకు ఇచ్చి తప్పుకున్నారు రాష్ట్రంలో ఒక్క ఎకరం లోపు భూమి 24 లక్షల మంది రెండు ఎకరాలు ఉన్నవారు 17 లక్షల మంది కూలీలు ఏడాది పొడవున కూలి పై ఆధారపడి ఉన్నారు బ్రతకడానికి గ్రామాలలో ఇతర పనులు లేకపోవడం వల్ల వీర బ్రతుకులు దుర్భారంగా మారాయి వ్యవసాయ కూలీలకు కూడా ఈ పథకం వర్తింపజేయాలి గీత ,చేనేత, బీడీ కార్మికులకు రూ 2000 ల పెన్షన్ కూలీలందరికీ ఇవ్వాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం రూ4 వేలు ఏడాదికి 48000/%-% ఇవ్వాలి.

**డిమాండ్స్..**

1. రాష్ట్రంలోని వ్యవసాయ కూలీలను సమగ్రంగా గుర్తించి సంవత్సరానికి 12000 వేలు వెంటనే ఇవ్వాలి.
2. వ్యవసాయ కూలీలకు ఇచ్చే జీవన భృతికి %చీ=జు+ూ% అని నిబంధనను వర్తింప చేయరాదు.
3. వ్యవసాయ కూలీలందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
4. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల ఉపాధి పని కల్పించాలి.
5. వ్యవసాయ కూలీలకు రోజు కూలీ ఒక్కరికి 600 రూపాయలు ఇవ్వాలి.
6. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి.

తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో " డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ కు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో (ఏఐకేఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు ,జిల్లా సహాయ కార్యదర్శి హాజీ, జిల్లా నాయకులు వడ్డే రాములు,మల్లేష్ ,బాలప్ప ,సాయప్ప, కురుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై రైతుల ఆవేదన

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజని కుమార్



**హసన్ పర్తి, ఆగస్టు–28(ప్రజాజ్యోతి) :** రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడదన్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని బిఆర్ ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రైతులు యూరియా కోసం చెప్పులు, పాసుబుక్కులు చేతబట్టి క్యూలైన్లో నిలబడే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. యూరియా కొరత లేదంటూ ప్రకటనలు ఇస్తూ రైతులను మరింత అవమానపరుస్తున్నారు. ఏ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టిందో అది నష్టపోయిందని చరిత్ర ఉంది. బస్తా యూరియా కోసం ఎన్నో పాట్లు పడుతున్న పరిస్థితి ఇది అని మండిపడ్డారు. మోసపోతే గోసపడతాం అని కేసీఆర్ ముందే హెచ్చరించా రని రజనీకుమార్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో 66వ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, హన్మకొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్రమ్ బాబు, బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మేక భగవాన్ రెడ్డి, మేకల శ్రావణ్ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసు రఘురాంకు శ్రద్ధాంజలి జోహార్లు



**హసన్ పర్తి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి) :** బీసీ మేలుకో–నీ రాజ్యాన్ని ఏలుకో అనే నినాదంతో బీసీ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసిన దాసు సురేష్ కు తండ్రి అమరజీవి దాసు రఘురాం ఐదవ రోజు శ్రద్ధాంజలి కార్యక్రమం గురువారం రోజున వారి నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా రఘురాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్గా చేరి సబ్ ఇన్స్పెక్టర్గా పదవీ విరమణ చేసే వరకు 36 సంవత్సరాలు నిజాయితీ, కట్టుబాటు, నిబద్ధతతో సేవలందించిన రఘురాం నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వేదునూరి రాజమౌళి పేర్కొన్నారు.రఘురాం కుమారుడు దాసు సురేష్ బీసీ రాజ్యాధికార సమితిని ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతుండటం బీసీ సమాజానికి గౌరవకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజం సంఘటితతో సాధికారితతో స్వయం పాలన వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. శ్రద్ధాంజలి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, రాజ్యాధికార సమితి నాయకులు గంటి వీరేందర్ గౌడ్, రవి యాదవ్, ఆర్టీసీ మంథని డిపో మేనేజర్, వరంగల్ వాయిస్ వ్యవస్థాపకులు గద్దం కేశవమూర్తి, సోమిశెట్టి హర్షవర్ధన్ రావు, భారత్ బచావో నాయకులు ప్రవీణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్



**హసన్ పర్తి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట నియోజకవర్గం హసన్పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండారి రతిత–కుమారస్వామి (చేరాలు) దంపతుల కుమారుడు శివాన్ష్ తొలి పుట్టినరోజు వేడుకలు గురువారం గ్రామంలో జరిగాయి.ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ప్రత్యేక అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారికి ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో మంచి చదువులు అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో బంధుమిత్రులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివాన్ష్ తల్లిదండ్రులు అతిథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదేళ్లుగా మట్టి గణపతి పూజ

- మరిపెడ సీతారామాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు



**మరిపెడ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** పర్యావరణహితం కోసం వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఏటా మట్టి గణపయ్యను కొలుస్తున్నట్లు మరిపెడ సీతా రామాంజనేయ ఆలయ కమిటీ ఇన్చార్జ్ గంట్ల రంగారెడ్డి తెలిపారు. వినాయక ఉత్సవాల సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామాలయ ప్రాంగణంలో మట్టి గణపయ్యను ప్రతిష్ఠించి అర్చకులు సుదర్శన్ భట్టు పూజా క్రతువులు నిర్వహించారు. గడచిన ఐదేళ్లుగా మట్టి గణపయ్యనే ఏర్పాటు చేస్తున్నామని, తొమ్మిది రోజులు నియమ నిష్ఠలతో, శాస్త్రోక్తంగా గణపయ్యను కొలిచి 10వ రోజు నిమజ్జనం చేస్తామని తెలిపారు. తొమ్మిది రోజులపాటు ప్లాస్టిక్ వస్తువులను ఏది కూడా ఉపయోగించమని,ప్రకృతి సిద్ధమైన ఫలాలు పత్రాలను ఉపయోగించి పూజా క్రతువు చేస్తున్నట్లు కమిటీ తెలిపింది. ఆలయానికి చైర్మన్ అయినా ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, వైస్ చైర్మన్ నూకల అభినవ రెడ్డి ఉత్సవాల పర్యవేక్షకులుగా వ్యవహారిస్తారన్నారు. తొలి రోజు పూజా క్రతువులో విగ్రహ దాత కుడితి శశాంక రెడ్డి,సభ్యులు ఉప్పల నాగేశ్వర రావు, కోశాధికారి ఉల్లి శ్రీనివాస్,బోనగిరి సత్యనారాయణ,వెంపటి కృష్ణ మూర్తి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు,వేర్మారెడ్డి నర్సిరెడ్డి, బోడ రుప్పా,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి, గూడూరు నాగేశ్వర రావు,ఉప్పల కృష్ణ మూర్తి,తల్లాడ మురళి,గుండగాని బాబురావు,బారుగు దిలీప్, భక్తులు బోనగిరి సురేష్,తల్లాడ చంద్రమోహన్, కటకం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాలనీలో పడకేసిన పరిశుభ్రత

- 3వవార్డులో కాలువలు, పరిసరాలను మరచిన మునిసిపాలిటీ
- ఎన్ని సార్లు చెప్పిన పెడ చెవిన పెట్టిన అధికారులు
- ఇష్టారీతినా వ్యవహారిస్తున్న అధికారులు





**స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల కేంద్రంలో రైల్వే కాలనీ లో సమస్యలు తిష్ట వేసినా మునిసిపాలిటి అధికారులు నిమ్మకు రేత్తినట్లు వ్యవహరిస్తున్నా రని ప్రజలు విమర్శిస్తున్నారు. వర్షాకాలంలో దోమల బెడదా, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, వంటివి వ్యాపిస్తుంటాయి. ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఇప్పుడు అకాల వర్షాల కారణంగా చాలా ఇబ్బందులకు గురవ్వుతూ రోగాల భారిన పడుతున్నారు. పేరుకే స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ అని చెప్పుకునే విధంగా ఉంది కానీ సమస్యలు తీరలేదు. స్టేషన్ ఘనపూర్లో రైల్వే కాలనీలో దోమలు, విష పురుగులు తీగుతున్నా యని, పరిసరాల ప్రాంతాల కాలువలు, కాలనిలో అపరిమితంగా మొలిసిన పిచ్చి మొక్కలు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శానిటైజేషన్ చేసే సిబ్బంది, ఫాగింగ్ చేసే సిబ్బంది, కాలువల్లో స్ప్రే చేసే సిబ్బంది, కనీసం రాత్రి వేళల్లో వీధి దీపాలు కూడా సరిగ్గా నిర్వహణ చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు. విధి నిర్వహణ సక్రమంగా చేపట్టకుండా నిర్లక్ష్యంగా మునిసిపాలిటీ సిబ్బంది, అధికారులు వ్యవహారిస్తున్నారని ప్రజలు వాపోయారు. ఫోన్ చేసి చెప్పినా, కనీసం నాలుగు నెలలుగా శానిటైజింగ్, బోరు, కాలువలు, వీధి దీపాలు, తడి చెత్త – పొడి చెత్త కు సంబంధించిన వారు పట్టించుకోవడం లేదని ప్రజలు ఎద్దేవా చేశారు. అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న మునిసిపల్ కమీషనర్ వెళ్ళిపోయాక ప్రస్తుత కమీషనర్ రాధా కృష్ణ పట్టించుకుంటారా లేదా అని ప్రజలు వాపోతున్నారు. మునిసిపాలిటీ అధికారులు తక్షణం స్పందించి సిబ్బంది ద్వారా కాలనిలో సమస్యలు పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటలో ముందుడాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి



**హసన్ పర్తి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పలివేల్పుల గ్రామ భగత్ సింగ్ నగర్లో ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని పెద్దమ్మ చెరువుకు సంబంధించిన తూము పూర్తిగా వాడకంలో లేకపోవడం వల్ల తూము ద్వారా బయటికి వెళ్ళవలసిన నీరు నిలిచిపోయి సుమారు రెండు వందల ఇల్లులు పైగా వర్షాకాలం మునుగుతూ ఉన్నాయని, దానిని ప్రభుత్వం వెంటనే పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గత 17 ఏళ్లుగా 200 కుటుం బాలు ఇల్లు నిర్మించుకుని నివసిస్తుండగా, వారికి ఇప్పటికీ ప్రభుత్వ మౌలిక సౌకర్యాలు లభించడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలు, కరెంటు మీటర్లు లాంటివి ఉన్నప్పటికీ ఇంటి పన్ను హౌస్ హోల్డర్ పేర్లపై కడుతున్న ఈ ప్రజలకు ఇంకా ఇంటి నంబర్లు మంజూరు చేయకపోవడం ప్రజలతో జరుగుతున్న అన్యాయం అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు హక్కులైన ఇంటి నంబర్లను కేటాయించాలని, తూముని పునర్నిర్మించాలని సీపీఐ (ఎం)తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి రాజుల రాములు, వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్, పార్టీ కార్యకర్తలు తిరుపతి, మహేష్, ఏసు పాదం, అరుణ, సుకన్య, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఎస్ఎఫ్డి ఆధ్వర్యంలో నర్సంపేటలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ




**నర్సంపే, ఆగస్టు 27 ప్రజాజ్యోతి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరియు స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నర్సంపేటలోనీ అంబేద్కర్ సెంటర్ లో మట్టితో చేసిన వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఈ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్లాస్టిక్ కాలుష్యం విచ్చవిడిగా పెరిగి పోతుంది అని, దీన్ని కట్టడి చేయకపోతే రాబోయే జనరేషన్ కు ఇబ్బందులు తప్పవు అని, ప్రతి సంవత్సరం దేశంలో ఎన్నో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి విగ్రహాలను తయారు చేస్తూ గణపతి నవరాత్రులను నిర్వహించుకోవడం జరుగుతుంది అని అన్నారు, కానీ నవరాత్రుల తర్వాత విగ్రహాలను చెరువుల్లో, నదుల్లో నిమర్జనం చేయడం వలన విగ్రహ తయారీలో ఉపయోగించిన కెమికల్ వల్ల నీటి కాలుష్యం జరుగుతుంది అని అన్నారు, దీని వలన నీటిలో జీవించే జీవులను మనం కాపాడుకోలేక పోతున్నాము అని దీని వలన ఫుడ్ సైకిల్ కి ముప్పు వస్తుంది అని అన్నారు, కాబట్టి మనం మట్టితో చేసిన గణపతి విగ్రహాలను మాత్రమే పూజించాలని వారు కోరారు. కాబట్టి స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకై ప్రతి సంవత్సరం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్ కుమార్, పూర్వ జిల్లా కన్వీనర్లు గజ్జల దేవేందర్, తేజవత్ శ్రీకాంత్, డా.లావుడ్య రవి,డా.లావుడ్య రామన్న, భూక్యా రవీందర్, కార్యకర్తలు సంతోష్,సుమన్, సాయి కుమార్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, పార్టీ ముఖ్య నాయకులు
- గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి, ఆగస్టు 27, ప్రజాజ్యోతి :** ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, చేరికల కమిటీ కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోత్ రవి, మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ సూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ నర్సింహా, బాధవత్ రమేష్, గుగులోత్ నరేష్, భూక్య బాలు, గుగులోత్ నర్సింహా, గుగులోత్ హామర్ సింగ్, బానోత్ బాలు, గుగులోత్ సురేందర్, బానోత్ హచ్య, బానోత్ లచ్చు, గుగులోత్ రమేష్, గుగులోత్ ప్రవీణ్, బాధవత్ శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, యూత్ నాయకులు కోలా సంపత్, సాయి, అనిల్, ప్రవీణ్, స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ రమేష్, పార్టీ ముఖ్య నాయకులు గుగులోత్ జగన్, గుగులోత్ గౌస్ నాయక్, బాధవత్ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండళ్లకు వినాయక వ్రత సామాగ్రి పంపిణీ

మాజీ టిపిసిసి కార్యదర్శి, శివాని ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 27, ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో నిర్వహిస్తున్న 250 గణేష్ నవరాత్రి ఉత్సవ మండళ్లకు తొమ్మిది రోజుల పూజలకు అవసరమైన వినాయక వ్రత సామాగ్రిని బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఆ ట్రస్ట్ చైర్మన్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్ల సుధీర్ రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రత్యేకంగా తయారు చేయించిన కిట్లను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల చేతుల మీదుగా 250 గణపతి మండళ్ల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. దైవ సన్నిధానంలో ప్రతి ఒక్కరికి మనశ్శాంతి లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు,జినుగు సురేందర్ రెడ్డి, మండల నాయకులు తిరుమల మాడభూషణ కృష్ణమాచార్యులు, మహమ్మద్ నయీమ్, పెండ్లి మహేందర్ రెడ్డి, చెవ్వు కాశీనాథం, ఉల్లెంగుల నర్సయ్య, మంద యాకూబ్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్, మెరుగు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి



**మరిపెడ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** అనుమానా స్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మహ బూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజీ వద్ద గురువారం తెల్ల వారు. జామున జరిగింది. పోలీసులు, స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం..ఆనెపురం జీపీ పరిధిలోని మెగ్యా తండాకు చెందిన భూక్య వెంకన్న (35)ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. వెంకన్నకు పదేళ్ల క్రితం వివాహం కాగా భార్య,కుమారుడు, కుమార్తె ఉన్నారు.కొంతకాలంగా భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో భార్య పుట్టింటికి వెళ్లింది.ఈ క్రమంలోనే స్టేజీ సమీపంలోని ఓ వెంచర్లో ఆటో నిలిచి ఉండగా స్థానికులు గ మనించి ఆటోలో వెంకన్న ఉండటంతో తండా వాసులకు సమాచారమిచ్చారు. కుటుంబస భ్యులు ఘటనా స్థలానికి చేరుకుని చూసేసరికి చనిపోయినట్లు తెలిపారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు అదనపు ఎస్ఐ కోటేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..


- కొలువుదీరిన ఆర్ఎస్ ప్లాజా గణనాథుడు

**మరిపెడ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణపయ్య కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొలువుదీరారు. ప్రతి



ఏటా కుల మతాలకు అతీతంగా ఆర్ఎస్ ప్లాజా వినాయక ఉత్సవాలు అంగరంగ వైభవంగా కమిటీ ఇన్చార్జ్ రేసు సత్తిరెడ్డి సునీతా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తొలి రోజు అర్చకులు రఘురాం శర్మ నేతృత్వంలో గణపతి పూజ మంటపారాధన,అఖండ దీపారాధన, గరిక పూజ, గణపతి మాల దీక్ష ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత,లడ్డు దాత దివంగత బండి వేణు సతీమణి సుధ, అరుణ్, మరో లడ్డు దాత షేక్ సల్మాన్, కమిటీ సభ్యులు పులిచింతల కర్ణాకర్ రెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి,వేర్మారెడ్డి కరుణాకర్ రెడ్డి,దూగుంట్ల వెంకన్న, నరసింహారెడ్డి, పాముల సురేష్, గండి సత్యనారాయణ,గుడిమల్ యాదగిరి, నాగరాజు,అనుముల సాగర్, పోలుమల్ల సోమిరెడ్డి, షేక్ పాషా, దోమల శ్రీను, మంగీలాల్,మహేష్,కార్తీక్, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వీరారంలో విషాదం.. ఆకేరులో దూకి యువకుడి ఆత్మహత్య





**మరిపెడ, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** మానసికంగా ఇబ్బంది పడుతున్నాడని వైద్యం చేయించేందుకు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో ఆకేరులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మంజిల్లాతిరుమలాయపాలెం మండల రాకాసి తండావద్ద మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామానికి చెందిన చిదుములు మునేష్(25)కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై మతిస్థిమితం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నాడు. మంగళవారం రాత్రి ఇంట్లో చికాకు చేస్తుండగా సోదరుడు, తల్లి కలిసి చిలకొయ్యలపాడులో ఓ భూత వైద్యుడి వద్దకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో రాకాసి తండా వద్ద ఆకేరు వంతెన సమీపంలో ఆటో నుంచి దిగి వాగులో దూకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కాగా రెండు రోజుల అనంతరం గురువారం వాగులో మృతదేహం తేలటంతో స్థానిక తండావాసులు ఒడ్డుకు చేర్చగా మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు.కళ్ల ఎదుటే కుమారుడు మృతి చెందటంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## నీలారపు శ్రీపాల్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**దేవరుప్పుల ఆగస్ట్ 27, (ప్రజాజ్యోతి) :** పేదలకు సహాయం చేయడంలో పట్టువీడని విక్రమార్కుడు.. నిత్యం దేవుడు తనకు ఇచ్చిన కొంతలో తనకు ఉన్న మార్గాల ద్వారా ఆపదలో ఉన్న పేదవారికి "ఉన్నదాంట్లో తోచినంత సహాయం చేయి" అనే నినాదంతో ముందుకు వెళుతున్న దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. వేసే ప్రతి అడుగు గడిపే ప్రతి ఘడియ పలికే ప్రతి పలుకు చేసే ప్రతి చర్య ఆలోచన అనే ఆయుధంతో ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటూ.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీపాల్ యువసేన తరపున మీ అభిమాన నాయకులందరం కోరుకుంటున్నాము.

## వినాయక చవితి తొలిపూజలో పాల్గొన్న డాక్టర్ వేణుధర్ రెడ్డి

**మల్లేపల్లి, ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**



వినాయక చవితి సందర్భంగా గణేశుడికి టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దేవరకొండ లోని వారి సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ హాస్పటల్లో ఏర్పాటు చేసిన గణేష్ మహరాజ్ కి వారి కుటుంబ సభ్యులతో కలిసి తొలి పూజ అందించి విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విగ్నే శ్వరుడి ఆశీర్వాదం దేవరకొండ నియోజకవర్గం ప్రజలపై ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తున్న కస్తూరిఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల భిక్షం

**మునుగోడు, ఆగస్టు,27,(ప్రజా జ్యోతి)**

గట్టుప్పల మండలం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కస్తూరి ఫౌండేషన్ కృషి చేస్తుందని. అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ



పర్యావరణాన్ని కాపాడాలని కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు సైతం ఏర్పాటు నిర్వహిస్తున్నామని కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల బిక్షం అన్నారు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ పంపించిన మట్టి గణపతుల విగ్రహాలను గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ చందూరు ఇంచార్జ్ అజయ్ తో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ. సాంప్రదాయపద్ధంగా గణపతి పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని అన్నారు . శ్రీ చరణ్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం సమాజం మార్పు కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలోగంజి రాములు , గాజుల అనిల్ కొంగరి నరహరి గంజి శంకర్ చెరుపెల్లి శ్యామ్ కొంగర పాండు , జెల్ల కృష్ణయ్య మరియు ఆచార్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ ఆగస్టు 27(ప్రజా జ్యోతి):**

వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధునికి జిల్లా ఎస్పీ పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా






నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు అధికారులకు,సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ,జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణం భక్తి శ్రద్దలతో కులమతాలకు అతీతంగా సోదరభావం నిర్వహించుకోవాలనీ తెలిపారు.మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల పాటిస్తూ సహకరించాలని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్.ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, నరసింహ,హరిబాబు, ఎస్సై సైదా బాబు, ఆర్ ఎస్సైలు కళ్యాణ్ రాజ్, రాజీవ్,అఖిల్, సాయి రామ్,శ్రావణి,మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ వేణుదార్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని కోలు ముంతల పహాడ్ గ్రామపంచాయతీ



మంత్రియ తండకు చెందిన ఆంబోతు హరి గత కొద్ది రోజుల క్రితం గడ్డి మందు తీసుకొని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. హరి యొక్క కుటుంబం నిరుపేద కావడంతో అంత్రక్రియలు చేయడానికి కనీసం ఖర్చుల నిమిత్తం లేకపోవడంతో ఇట్టి విషయాన్ని కోల్మంతల్ పహాడ్ గ్రామ పెద్దలు వారి దృష్టికి తీసుకెళ్లగా డాక్టర్ వేణు రెడ్డి స్పందించి వెంటనే దహన సంస్కారాల నిమిత్తం (5000/-) ఐదువేల రూపాయలను అందించి హరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు అండగా ఉంటానని తెలిపారు.

## ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూతురు సక్పాల్ పటేల్ పుట్టిన రోజు సందర్భంగా షూ పంపిణీ**

**ముఖ్య అతిథులు సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరి శంకర్ గౌడ్**

గుండాల ఆగస్టు 28(ప్రజా జ్యోతి): గుండాల మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూతురు చింతపండు సక్పాల్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో షూ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు




సుద్దాల,అనంతారం,వెల్మజాల,సీతారా oపురం జిల్లా పరిషత్ పాఠశాలలలో షూ పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి కొరకు తన శక్తిమేర పని చేస్తానని అందులో భాగంగానే ప్రతి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పూర్తి చేసి అడ్మిషన్ లేదు అనే స్థాయికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తయారు చేస్తానని తన కూతురు వికలాంగురాలు అయినప్పటికీ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులలో తన కూతురు సంతోషాన్ని వెతుకుతున్నానని విద్య పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులకు తన శక్తి మేరకు సాయం




చేస్తున్నానని తెలిపారు. బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూధగాని హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ అనేకమంది రాజకీయ నాయకులు ఓట్ల కొరకు డబ్బులు ఖర్చు పెట్టి పనిచేస్తుంటే తీన్మార్ మల్లన్న మాత్రమే విద్యార్థిని విద్యార్థుల కొరకు పనిచేస్తున్నారని దేశ భవిష్యత్తు విద్యార్థిని విద్యార్థుల మాత్రమేనని నమ్మి విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటూ సాయం చేస్తున్న ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మన్నే అగ్గి రాములు, జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ గంధం చంద్రకళ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** నేటి యాంత్రిక యుగంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ ఉదయ్,వినూత్న ఆసుపత్రి నిర్వాహకులు మధుకర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని వినూత్న న్యూరో అండ్ గ్యాస్ట్రో లివర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఫైబ్రో స్కాన్ వైద్య పరీక్షలను ప్రారంభించి మాట్లాడారు.ఉబకాయము,షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు,ఆల్కహాల్ అధికంగా



తీసుకునేవారు,ఫ్యాటి లివర్ సమస్యతో బాధపడుతున్న వారు,కామెర్ల వ్యాధిగ్రస్తులు,కడుపు ఉబ్బరం,లివర్ సమస్యలతో బాధపడుతున్న వారు ఫైబ్రో స్కాన్ తప్పనిసరిగా చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ అరగంట పాటు వ్యాయామం లేదా యోగ చేయడం అలవాటుగా మార్చుకోవాలని దీనివల్ల దీర్ఘకాలిక రోగాలకు చెక్కుపెట్టే అవకాశం ఉంటుందన్నారు. సుమారు 7వేల రూపాయల విలువగల ఈ పరీక్షను నేడు ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఫైబ్రో స్కాన్ తో లివర్ పని దినం తెలుస్తుందని ఏమాత్రం ఇబ్బంది ఉన్న ముందే గుర్తించి తగిన వైద్య పరీక్షలతో నియంత్రణలోకి తెచ్చుకునే వీలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

**రామన్నపేట, ఆగస్టు 27, ప్రజాజ్యోతి:**

వినాయక నిమజ్జనంలో తగు జాగ్రత్తలు పాటించాలని రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఇంద్ర



పాలనగరం గ్రామంలో ఉన్నహో చెరువును సందర్శించారు. నిమజ్జనంకు చేసిన ఏర్పాట్లను పరిశీలించిహొతగు జాగ్రత్తలు సూచనలు పాటించాలని తెలిపారు. వీరి వెంట ఎస్సై డి. నాగరాజు,మాజీ ఎంపీపీ పూస బాలమణి- బాలనర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ గర్ధస్ సురేష్,నాయకులు మల్లం మల్లయ్య, మాద్గుల సాయి, సింగనబోయిన మహేష్ తదితరులు ఉన్నారు.

## తాటి బెల్లం టితో ఆరోగ్య ప్రయోజనాలు

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** వినియోగదారుల మన్నలను



పొందాలి అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ రోడ్ లో తాటి బెల్లం టి షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని అన్నారు. పేద,ధనిక తేడా లేకుండా అందరూ తాగేది తాటి బెల్లం టీ మాత్రమే అని అన్నారు.రుచికరమైన తాటి బెల్లం టీ ని అందించి వినియోగదారుల మన్ననలను పొందాలి అని అన్నారు.అనంతరం నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లు,హరిత మాట్లాడుతూ.తాటి బెల్లం టీ అనేది టీలో సాధారణ పంచదార బదులు తాటి బెల్లం (పామ్ షుగర్) ఉపయోగించి తయారుచేసే ఆరోగ్యకరమైన పానీయం అని తెలిపారు.ఈ టీ తాగడం వల్ల రోజంతా ఎనర్జీగా ఉండేలా చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గండూరి రమేష్, అన్నెపర్తి రాజేష్, బొలిశెట్టి మధు, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో ఘనంగా గణేష్ నవరాత్రులు ప్రారంభం

**అనంతగిరి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి:**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలను బుధవారం ప్రతిష్టించారు



ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయా మండపాల వద్దకు వినాయక విగ్రహాలను భారీ ఊరేగింపుతో తీసుకెళ్లారు.అమీనాబాద్ బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహా దాత గోళ్ళ నరేష్ కుమార్, నవ్య దంపతులు కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం వేద పండితుల మంత్రచారణతో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రుల్లో జరుపుకోవాలని గ్రామ సుభిక్షంగా ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు జమ్మిగడ్డ ప్రజలపై ఉండాలి

### చెంచల నిఖిల్ నాయుడు

**సూర్యాపేట టౌన్, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచల శ్రీనివాస్ నాయుడు అన్నారు.గురువారం సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డ లో వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని,ఐక్యత,భక్తి శ్రద్ధలతో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని అన్నారు.విఘ్నేశ్వరుడు



అన్నివేళలా మనల్ని కాపాడాలని,విజయానికి మార్గం చూపాలని ప్రార్థించారు.పండుగ వేళ ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి అని ఆశాభావం వ్యక్తం చేశారు.వినాయకుడి పూజలు మన జీవితాల్లో శాంతిని, ఆనందాన్ని తీసుకురావాలి,ప్రతి ఇంట్లో ప్రేమ,ఐక్యత చిగురించాలన్నారు.ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం,ఆయుష్షుతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్ నాయుడు,చెంచల యూత్ కమిటీ సభ్యులు నవీన్,పృధ్వి,మహేష్ (సీఎం), వెంకన్న, జానీ,కళ్యాణ్,సొహెదు,మన్సూర్, సాయి,చింటూ, పవన్,మతిన్, మనోహర్,సైదులు, అంజి,ప్రభాకర్, పరుశు రాం,అనిల్,చందు,మధు, అక్కినేని,నాగేష్,సందీప్,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా యూరియా అందించాలి

**తుంగతుర్తి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):**

రైతులు వరి నాట్లు వేసుకొని యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో దాపురించిందని బిఆర్ఎస్ పార్టీ



మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురు వారం తుంగతుర్తి మండల కేంద్రం లో రైతు సేవా సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులతో కలిసి సీఈఓ యాదగిరి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... గతంలో కేసీఆర్ ప్రభుత్వం లో రైతాంగానికి కావలసినంత యూరియా సరఫరా జరిగిందని, నేడు కేంద్ర.. రాష్ట్ర.. ప్రభుత్వాల వైఫల్యం వల్ల రైతాంగానికి వరి నాట్లకు.. పత్తి చేలకు సరిపడా దొరకడం లేదని అన్నారు. యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. అవినీతి లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని, యూరియా బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో యూరియా కొరత రాకుండా నిల్వలు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్,గాజుల యాదగిరి,గుండగాని దుర్గయ్య,బోయిని భాస్కర్, కొండగడుపుల నాగయ్య,ఉప్పుల నాగమల్లు, పూర్ణ నాయక్, శ్రీను నాయక్,శంకర్ నాయక్, గోపగాని వెంకన్న, రాములు నాయక్,పోత రాజు ప్రవీణ్, కడారి దాసు తదితరులు పాల్గొన్నారు.

## శారద సేవా ట్రస్ట్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీలోని ముక్తాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు సత్య సాయి భక్తులు శ్రీ శారదా సేవా ట్రస్ట్ స్పోర్ట్స్ డ్రెస్ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మాతా శారదమ్మ మాట్లాడుతూ వ్యక్తులు తమ జీవితాన్ని ప్రేమతో, సేవతో కొనసాగిస్తే ప్రపంచం ఆనంద మయంగా కనిపిస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు, ఆధ్యాత్మిక, సామాజిక వేత్త శ్రీ సుభాష్ చంద్రబోస్, లక్ష్మీ, రేణుక, పల్లవి విద్యార్థులు పాల్గొన్నారు.



# పొంగిపొర్లుతున్న పెద్దవాగు.. నిండుతున్న చెరువులు..





మోర్తాడ్ ఆగస్టు 28(ప్రజా జ్యోతి) రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మోర్తాడ్ కమ్మర్పల్లి తదితర మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లుతుండగా చెరువులు కుండలు క్రమక్రమంగా నిండుకుండల వుతున్నాయి. వర్షాకాలంలో ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల సాగులో ఆందోళనలో ఉన్న రైతాంగానికి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొంత ఊపిరి పోసాయని చెప్పవచ్చు. గాండ్లపేట పెద్దవాగు బ్రిడ్జిని ఆనుకొని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తూ ఉండడంతో పోలీసులు రెవెన్యూ అధికారులు ఎక్కడెక్కడ బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. మోర్తాడ్ లో 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పెద్దవాగు ఎక్కువ ప్రాంతంలో భారీ వర్షాలు కొనడంతో ఆ ప్రభావం గాండ్లపేట వద్ద స్పష్టంగా కనిపిస్తోంది. 1989లో 5.4 మీటర్ల ఎత్తులో ప్రవహించిన చరిత్ర ఉండగా, ప్రస్తుతం 6.4 మీటర్ల ఎత్తులో వాగు ప్రవహిస్తోంది. వాగు నిండుగా ప్రవహిస్తూ ఉండడంతో రెండు వైపులా పంట పొలాలన్నీ నీట మునిగిపోయాయి. అటు రైల్వే బ్రిడ్జి ఇటు పెద్దవాగు బ్రిడ్జి, కిందివైపున వరద కాలువ అక్విడెక్ట్ ను ఆనుకొని వాగు నిండుగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి దిగాక వరద జలాలు జాతీయ రహదారిపై మరణంతో, పోలీసులు దగ్గరుండి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు. అయితే మోర్తాడ్ మొండి వాగులో కానీ ఇతర వాగుల్లో కానీ అంతగా వరద ప్రవాహం కనిపించడం లేదు. పెద్దవాగు వరద ప్రవాహం వల్ల అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా పాలెం ధర్మోరా మధ్య కాజ్వే పై నుండి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మోర్తాడ్ ముసలమ్మ చెరువులో నీటి నిలువలు లేక రైతులు ఆందోళన పడ్డారు. 24 ఫీట్ల నీటి నిలువ సామర్థ్యం ఉన్న ముసలమ్మ చెరువులో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో 17 ఫీట్లకు చేరింది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మండల కేంద్రాలతో పాటు గ్రామాలలోనూ లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ పాత ఇండ్లలో ఉండవద్దని అధికారులు మైక్ ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.

**పంటల పరిస్థితి**

ఇదిలా ఉండగా భారీ వర్షం కారణంగా ప్రస్తుతం సాగుతున్న పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చని రైతులు చెబుతున్నారు. మొక్కజొన్న పసుపుతో పాటు వరి పంట సాగవుతోంది. ప్రస్తుతం మొక్కజొన్న కోత దశలో ఉందని, అందువల్ల దిగుబడి విషయంలో ఇబ్బంది ఉండకపోవచ్చన్నది రైతుల అభిప్రాయం. కూరగాయల పంటలకు మాత్రం నష్టం ఎక్కువగానే ఉందని, చేతుకు దిగుబడులు అందే అవకాశం కనిపించడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంట పొలాల్లో నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని తద్వారా పంట నష్టాలను నివారించుకోవచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# ఉగ్రరూపం దాల్చిన కప్పల వాగు

– సిరికొండ మండలాన్ని ముంచెత్తిన భారీ వర్షం











సిరికొండ ఆగస్టు 28(ప్రజా జ్యోతి) సిరికొండ మండలాన్ని ముంచెత్తిన భారీ వర్షం. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో గురువారం ఉదయం 5:30 నిమిషాల నుండి 12:30 వరకు కురిసిన అతి బారి వర్షం వల్ల మండలంలోని తూంపల్లి గ్రామంలో ఇండ్లలోకి నీరు చేరాయి తూంపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గడ్కోల్ కప్పల వాగు ఉగ్రరూపం దాల్చింది. గ్రామంలో హై స్కూల్ ప్రాంతంలో నీరు ఇండ్లలోకి రావడం జరిగింది అలాగే ఇందిరమ్మ కాలనీలో ఇండ్లలోకి నీరు వచ్చాయి. కప్పల వాగు ఉగ్రరూపంతో గడ్కోల్ ప్రాంతాన్ని వారి పంటలను నీటితో కప్పివేసింది. కొద్ది గంటలు గడ్కోల్ ప్రాంత వాసులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. కొండూరు గ్రామంలో ఎస్సీ వాడలో ఇండ్లలోకి నీళ్లు రావడంతో అయోమయానికి గురయ్యారు. గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి కప్పల వాగు ఉగ్రతతో ఒక ఖానా రోడ్డు కొట్టుకపోవడం జరిగింది. కొండూరు దగ్గర పీతిరి ఒరే ఉధృతంగా పాడడంతో సిరికొండ రావడానికి కొండూరు ప్రజలకు నీళ్లతో దారులు కన్మరుగైనాయి. కొండూరు రైతుల పంటలు ఉధృతంగా పారుతున్న వరదతో వరి పంటను ముంచెత్తడం జరిగింది. పెద్ద వాల్గోట్ దాసరి కాలనీ ఎస్సీ కాలనీ లలో వరద ఉధృతికి ఇండ్లలోకి నీళ్లు రావడంతో దిక్కు తోచని స్థితిలో పడ్డారు. ఇండ్లలో నుండి బయటికి రాగానే మూడు ఇండ్లు కూలిపోవడం జరిగింది ప్రాణ నష్టం జరగలేదని పంచాయతీ సెక్రెటరీ తెలిపారు. చిన్న వాల్గోట్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ వరకు వరద ఉధృతి రావడంతో అయోమయానికి గురైన గ్రామానికి చెందిన ప్రజలు. గ్రామ ప్రజలకు బయట ప్రపంచాన్ని తో కొన్ని గంటలు రాకపోకలు నిలిచిపోయాయి. బ్రిడ్జిపై చెట్లు చెత్తాచెదారం రావడంతో వాటిని వీడిసి ఆధ్వర్యంలో తొలగించి రాకపోకలకు ఏర్పాటు చేశారు. దోండ్ల వాగు భారీగా పొంగి పొల్లడంతో వరి పంట చాలా దెబ్బతిన్నది. మైలారం గ్రామానికి మహిళలు పోవడానికి జెసిపి సహాయంతో చేరవేశారు. దోండ్ల వాగు బ్రిడ్జిని రిపేర్ చేయించాలా లేదా దాని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలకు కొండాపూర్ గ్రామంలో మంగలి లింబవ్వ ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇండ్లు కూలిపోయిన వారిని ఇండ్లలో నీరు చర్చి వంట సామాగ్రి తడిసే ముద్దయిన వారి కుటుంబాలను పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వరి పంట పెద్ద మొత్తంలో నష్టపోయింది దీనిని సర్వే చేయించి పంట నష్టం ఇప్పించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని వేడుకుంటున్నారు.

# భారీ వర్షాల కారణంగా కూలిన ఇండ్లు

– పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న ప్రజలు



ఎడపల్లి ఆగస్ట్ 28(ప్రజాజ్యోతి) ఎడపల్లి మండల వ్యాప్తంగా బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎడపల్లిలోని పలు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పురాతన ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలను మండల స్థాయి అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిర్వాసితులను అధికారులు తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

# కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

**మంత్రి సీతక్క ఆదేశాలు:**

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి. లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి. నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి. విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.

# భారీ వర్షాలతో అతలాకుతలం





బాన్సువాడటౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 27. బాన్సువాడ పట్టణంలో కురుస్తున్న అకాల వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలు కల్కి చెరువు, మంజీర వంతెన ను పరిశీలించి వరద పరిస్థితులను అధికారులతో సమీక్షించిన ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ,మాజీ డీసీసీబీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ,నాయకులు గంగాధర్, ఎజాజ్,రవీందర్, గోపాల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీధర్,శ్రీనివాస్, కొనపూర్ గంగాధర్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో
# బీబీపేట జలదిగ్బంధం



బీబీపేట మండల్ ప్రజాజ్యోతి ఆగస్టు 28 బీబీపేట మండల కేంద్రంలో భారీ వర్షాల కారణంగా బీబీపేట మత్తడి అతి ఉధృతంగా పొంగి పేట కామారెడ్డి వెళ్లే దారిలో వందన తెగిపోయి రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. మరియు బీబీపేట కట్ట గండిపడడంతో బీబీపేట మండల వాసులు అధికారులు తక్షణమే స్పందించి అధిక సంఖ్యలో వచ్చి అట్టి గండిని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు జెసిబిల ట్రాక్టర్ల సహాయంతో అట్టిబొంగను పూడ్చి పూర్తి వేసి రాబోయే ప్రమాదాన్ని ఆపారు. అధికారులు ముందు జాగ్రత్తగా తుజాల్పూర్, శేరి బిబిపేట, నస్కల్, నందగోకుల్, గల ప్రాంతవాసులకు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు..

# అమీర్‌నగర్‌కు మైక్ సెట్‌ను విరాళంగా అందించిన ట్రాఫిక్ ఎస్ఐ ఆకుల రఘుపతి

కమ్మర్‌పల్లి ఆగస్టు 28,ప్రజా జ్యోతి. ఆర్మూర్‌లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ ఆకుల రఘుపతి తన స్వగ్రామమైన కమ్మర్ పల్లి మండలం లోని అమీర్ నగర్ గ్రామానికి ప్రతిరోజు ప్రతి గంటకి ఒకసారి భగవద్గీత శ్లోకాలు వినిపించే మైక్ సెట్ అవసరం ఉంది అని తెలియగానే వినాయక చవితి సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు మైక్ సెట్ ను అందించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామానికి అవసరం ఉంది అని అడగగానే మైక్ సెట్ ను అందించిన రఘుపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తను నిర్వహిస్తున్న వృత్తిలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అమీర్ నగర్ గ్రామ ప్రజల తరఫున కోరుకుంటున్నామని అన్నారు.

## కేజీబీవీ పాఠశాల
# వద్ద వర్షపు నీరు తొలగింపు

కమ్మర్ పల్లి.ఆగస్టు 28, ( ప్రజా జ్యోతి). కమ్మర్ పల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు నిలిచిపోయింది. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవో జెసిబి సహాయంతో నీటిని తొలగించారు.వర్షం కారణంగా పాఠశాల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతాల నుండి నీరు చేరడంతో పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. విద్యార్థుల ఆటంకం కలగకుండా తక్షణమే నీటి ప్రవాహాన్ని మళ్లించే పనులు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## జిఆర్ కాలనీలో వరద ప్రభావిత
# ప్రాంతాల పర్యటనలో మంత్రి సీతక్క

– పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్







కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్ పరిశీలించారు. వర్షాల కారణంగా రహదారులు కోతకు గురైన పరిస్థితులను, లోతట్టు గ్రామాల్లో ముంపు ముప్పును మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.

# కమ్మర్పల్లిలో మురికి కాలువల పరిశీలన



కమ్మర్‌పల్లి ఆగస్టు 28, ( ప్రజా జ్యోతి). కమ్మర్పల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామంలోని మురికి కాలువలు జోరుగా ప్రవహించాయి. పరిస్థితిని గమనించిన ఎంపీడీవో గ్రామంలో తిరుగుతూ మురికి కాలువలను పరిశీలించారు గ్రామంలో ఎక్కడా మురికినీరు నిలువకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. వర్షం కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కాలువల్లో ఉన్న చెత్త, మురికి తొలగించే పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ ప్రజలు కూడా పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని, వర్షాల సమయంలో మురికినీరు నిల్వ ఉండేలా నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అయన వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కోతకి గురైన రోడ్డు కల్వర్ట్ పరిశీలించిన సబ్ కలెక్టర్






కమ్మర్‌పల్లి ఆగస్టు 28, ( ప్రజా జ్యోతి). కమ్మర్ పల్లి మండలం లో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా ఉప్లూర్ వెళ్లే రోడ్, కల్వర్ట్ తీవ్రంగా దెబ్బతిన్నది. వరద నీటి ఒత్తిడికి రహదారి కొంత భాగం కొట్టుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆర్మూర్ సబ్ కలెక్టర్ రోడ్డును పరిశీలించారు. స్థానిక అధికారులతో చర్చించి, వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు రాకపోకలు సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అయన వెంట ఎంపీడీవో రాజ శ్రీనివాస్, తాసిల్దార్ ప్రసాద్, ఏపీవో, సదాశివ్ గ్రామపంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి



కమ్మర్ పల్లి ఆగస్టు 28,ప్రజా జ్యోతి. భారీ వర్షాల కారణంగా కమ్మర్ పల్లి మండల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డాక్టర్ రాజశేఖర్ రావు కోరారు. వర్షాలు తగ్గేవరకు పశువులకు గ్రాసం, తదితర దాణాను ఇంటి వద్దనే అందించాలని పేర్కొన్నారు. పశువులు , గొర్రెలు, మేకలు కరెంట్ షాక్ కు గురైన , ఈ భారీ వర్షాల వల్ల ఏ విధమైన పశువుల ,గొర్రెల, మేకల నష్టం జరిగిన మండల పశువైద్యాధికారికి తెలియజేయాలని కోరారు.

# అంధకారంలో మూడు 33/11 సబ్ స్టేషన్‌లు

సిరికొండ ఆగస్టు 28(ప్రజా జ్యోతి) అంధకారంలో మూడు 33/11 సబ్స్టేషన్లు. సిరికొండ 132 సబ్స్టేషన్ నుండి గడ్కోలు, ముషీర్ నగర్, హొన్నాజిపేట్, 33/11 కేవీ సబ్ స్టేషన్ లకు వెళుతున్న సప్లై స్తంభాలు భారీ వర్షాల కారణంగా నేలకొరిగాయి గడ్కోలు సబ్స్టేషన్ పరిధిలో 12 ట్రాన్స్ఫార్మర్లు 40 స్తంభాల వరకు నేలకొరిగాయి. వీటి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలన్నీ అంధకారంలో ఉన్నాయి. విద్యుత్ సప్లై లేకపోవడంతో ప్రపంచానికి దూరమయ్యే విధంగా ఉన్నారు. కరెంట్ లేకపోవడం వల్ల ఇంటిలో అంధకారం బయట చిమ్మని చీకటి మొబైల్ ఫోన్ చార్జింగ్ లేకపోవడం వల్ల ప్రపంచానికి దూరంగా ఉన్నట్లు అవుతుందని పలువురు యువకులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అధికారులు త్వరగా విద్యుత్ పునరుద్ధించాలని అంధకారంలో ఉన్న గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు. గడ్కోలు ఏఈ శివ ను ఫోన్లో సాంప్రదించగా అందుబాటులో లేరు. గడ్కోలు లైన్మెన్ భాస్కర్ ని విద్యుత్ సప్లై గురించి వివరణ అడగగా వరద ఉధృతి తగ్గితే శుక్రవారం సాయంత్రం వరకు గ్రామాలకు విద్యుత్ సప్లై చేస్తామని తెలిపారు.



# జోరువానలు..మత్తడి దూకిన చెరువులు..

- కాలనీలు జలమయం
- మొదటి అంతస్తుకు చేరిన నీరు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్
- ముంపు ప్రాంతాలను పరిశీలించిన మాజీ మంత్రి

**సిద్దిపేట, ఆగస్టు 28(ప్రజాజ్యోతి) :-** జోరు వానలు దంచి కొట్టడంతో సిద్దిపేట జలమయం అయింది. దంచి కొట్టిన వానలతో ఎక్కడికక్కడ నీరు నిలిచి పోవటంతో పలు కాలనీలు కాలువలు అయ్యాయి. రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సిద్దిపేటలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. గురువారం నాడు ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగి పొర్లాయి. పైన ఉన్న జిల్లాల నుండి వచ్చిన భారీ వరద మూలంగా గురువారం నాడు చెరువులు, కుంటలు పొంగిపొర్లాయి. పెద్ద మొత్తంలో వచ్చిన వరదల మూలంగా పలు కాలనీలు నీట మునిగినప్పటికి ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా ఆయా శాఖల అధికారులు అప్రమత్తం కావటంతో పెద్ద నష్టం వాటిల్లలేదు. జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాల మూలంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పొంగిపొర్లింది. కోమటి చెరువు మీదుగా వచ్చిన వరద నీటితో కోమటి చెరువు కింది భాగంలోని హరిప్రియ నగర్, శ్రీనివాస్ నగర్, శ్రీనివాస్ నగర్, పాత బస్టాండ్ పరిధిలోని ప్రాంతాలు కూడా నీట మునగటంతో అక్కడి ప్రాంతాల ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. మాజీ మంత్రి,సిద్దిపేటశాసన సభ్యులు హరీష్ రావు ముంపుకు గురైన శ్రీనివాస్ నగర్, హరిప్రియ నగర్, కోమటి చెరువు ప్రాంతాలను పరిశీలించి, అధైర్య పడవద్దని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.









**ఎప్పటి కప్పుడు పరిస్థితుల పర్యవేక్షణ..**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో కోమటి చెరువు నుండి వచ్చిన భారీ వరద నీటితో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మొదటి అంతస్తు వరకు నీళ్లు రావటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం నుండే భారీగా వచ్చిన వరద నీరుతో గతంలో ఎప్పుడు లేని విదంగా సిద్దిపేట హైదరాబాద్ రోడ్డులో గల బావిస్ ఖాన్ పూల్ పై నుండి వరద నీరు రావటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ అనురాధ లు స్వయంగా ముంపు ప్రాంతాలను, పొంగి పొర్లిన హైదరాబాద్ వైపు వెళ్లే బ్రిడ్జిని పరిశీలించి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. మధ్యాన్నం వరకు కొద్దీ ప్రాంతాలు మాత్రమే నీట మునగగా సాయంత్రం వరకు మరిన్ని ప్రాంతాలు నీట మునిగాయి.

**అధికారుల అప్రమత్తం..**

భారీ వర్షాలతో సిద్దిపేటలోకి వరద పెద్దమొత్తంలో తరలిరావడంతో ఆయా శాఖల అధికారులు వెనువెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట మునిసిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయా వార్డులకు ప్రత్యేకంగా అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేశించి ఇబ్బందులు తెలుసుకున్నారు. కూలిపోయే దశలో ఉన్న ఇండ్ల లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# అండగా ఉంటాం.. అధైర్యపడొద్దు..

- సిద్దిపేటలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- మత్తడి దుకుతున్న కోమటి చెరువు పరిశీలన - అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులకు సూచన





**సిద్దిపేట, ఆగస్టు (ప్రజాజ్యోతి):-** గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో భారీ వర్షాలు పడుతుండటంతో సిద్దిపేట జలమయం అయ్యిందని మేమున్నాం ఎవ్వరూ అధైర్యపడవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు కాలనీ లు జలమయం కాగా గురువారం నాడు హరీష్ రావు జలమయం అయిన శ్రీనగర్ కాలనీ, హరిప్రియ నగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ జిల్లాలోని తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం, సిద్దిపేటలో పది సెంటిమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదు,భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయం అయ్యాయన్నారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు,మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామన్నారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని ప్రజలు కూడా సహకరించాలి నాలాలు కబ్జాలు చేసి, సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తున్నాయని గమనించాలన్నారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా అని, లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు ప్లాట్లు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదాని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని, ప్రజలు ఆందోళన చెందోద్దన్నారు. ముంపు ప్రాంతాలను పరిశీలించిన వారిలో మునిసిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు,వైస్ ఛైర్మన్ కనకరాజు,పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయిరాం, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల పట్ల రైతులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- చెరువు, కుంటలు నిండు కుండల్లా ఉన్నాయి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి:** అకాల వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని సూరంపల్లి దొమ్మాట గాజులపల్లి గ్రామాల చెరువులను,రోడ్లను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారుగత రెండు రోజుల నుండి విస్తృతంగా వర్షాలు పడడంతో వాగులు వంకలు చెరువులు అలుగులు పోవడంతో రోడ్లపై నుండి వర్షం నీరు పోవడంతో రోడ్లన్నీ ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచి పోవడం తో వాటిని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. చెరువుకుంటలు నిండు కుండల్లా ఉన్నాయని భారీ వర్షాలు కురిసినప్పుడు, చెరువు కట్టల పరిస్థితి ని గమనించి అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు ముఖ్యంగా రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని రైతులకు తెలియజేశారు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని మత్స్యకారులకు తెలిపారు. విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దని, విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. అకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వం కు నివేదిక పంపాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవసాయ అధికారులను ఆదేశించారు ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలోని వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

**యూరియా గోస తీర్చండి**

ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు యూరియా కొరత మూలంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు రాయపోల్ లో యూరియా కోసం రైతులు బారు తీరడంతో ఆయన అక్కడికి వెళ్లి వారితో మాట్లాడారు వర్షంలో కూడా రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారంటే ఎంత సమస్య ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన మేర యూరియాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ బి ఆర్ ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ బి ఆర్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదాస్ మురళి నవీన్ వెంకట్ రెడ్డి స్వామి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు ఉన్నారు.

# మల్లన్న ఆలయంలో వేలం పాట





**చేర్యాల/కొమురవెళ్ళి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** కొమురవెళ్లి మల్లికార్జున స్వామి ఆలయంలో తలనీలాలు పోగు చేసుకునే లైసెన్స్ హక్కు యొక్క బహిరంగ వేలం పాట ఈవో ఎస్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆలయ కార్యాలయంలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంపాటలో రుద్ర ఎంటర్ప్రైజెస్,సిద్దిపేట వారు 1,01,01116/- రూపాయలకు పాట పాడి హక్కు పొందారు.గత ఏడాది వేలం పాట కంటే 38,64,116/- రూపాయలు ఎక్కువగా వచ్చాయని, శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద కొబ్బరికాయలు విక్రయించుకునే లైసెన్స్ హక్కునకు టెండర్ దారులు ఎవరు పాల్గొనకపోవడం వల్ల సదరువేలం వాయిదా వేయబడింది అని ఆలయ ఈఓ అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పి విజయలక్ష్మి, ఇన్స్పెక్టర్, దేవాదాయ శాఖ, సిద్దిపేట డివిజన సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్,ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, అంజి రెడ్డి,ఆలయ పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రధాన రహదారులను కొన్ని తాత్కాలికంగా మూసివేత

# భారీగా పొంగిపొరుతున్న వాగులు వంతెనలు

- ఎస్సై లిమధుసూదన్ రెడ్డి - ప్రమత్తమమైన పోలీస్ శాఖ. రెవెన్యూ శాఖ
- వాగులువంతులు దాటకూడదు అని హెచ్చరికలు



**కల్హేర్. 28. ఆగస్టు ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో కల్హేర్ పరిసర ప్రాంతాలలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలు పడడం వల్ల నీటి ఉధృతి చాలా తీవ్రంగా ఉంది కావున ప్రజలు మరియు వ్యవసాయదారులు చేపలకు వెళ్లేవారు అనవసరంగా ఫోన్ రీల్ కొరకు వెళ్లేవారు సెల్ఫీ ఫోటోలు దిగే వారు అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు గాని వాగులు వంతల దగ్గరికి వెళ్ళకూడదు అని పోలీసులు శాఖ హెచ్చరిస్తున్నారు అత్యవసర వాగులు బ్రిడ్జి పై నుండి రోడ్ ల మీద ప్రవహిస్తున్నాయి, ముందస్తుగా ప్రమాదం జరుగకుండా కింది దారులను తాత్కాలికంగా ఆమోదించబడినది, అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి మరియు ఎవరు కూడా బ్రిడ్జి ల వద్ద దాటే ప్రయత్నం చేయవద్దు వాహనదారులు ప్రత్యామ్నాయ దారిలో వెళ్ళవలసింది గా కింది దారులను 1).కల్హేర్ మహారాజు వాగు నుండి పిట్లం, 2).వాజర్ నుండి కంగ్టి రోడ్డు, 3).రాసోల్ నుండి కంగ్టి రోడ్డు, 4).జమ్గి(కె), జమ్గి (బి) నుండి కంగి వరకు ,5).వాండ్గల్ నుండి గిరాన్ తాండ వరకు, 6).బాచుపల్లి నుండి మీర్ఖాన్‌పేట, 7). తడ్కల్ నుండి డి బాన్సువాడ రహదారి తాత్కాలికంగా ఏర్పాటు చేయబడింది. కావున పరిసర ప్రాంత ప్రజలు పోలీస్ శాఖ వారి యొక్క సూచనలను పాటించగలరని తెలుపుచున్నారు

# పిడుగుపాటుతో పేలిన ట్రాన్స్ఫార్మర్

- పలు గ్రామాలు రాకపోకలు బంద్ - భారీ వర్షానికి వరదలో చిక్కుకున్న వాహనాలు

**చిన్నశంకరంపేట( ప్రజాజ్యోతి)** ఈదురుగాళ్లతో భారీ వర్షం కురుస్తున్న సమయంలో బుధవారం ఉదయం ఒక్కసారిగా మెరుపు మెర్సి పిడుగు పడటంతో మండలంలోని సూరారం గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ లో మంటలు చెలరేగి పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ట్రాన్స్ఫార్మర్ గ్రామంలోని మధ్య లో చుట్టుపక్కల ప్రజలు ఒక్కసారి భయానందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుంది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు కుంటలు చిన్నచెరువులు పొంగిపోలుతున్నాయి. మండలంలోని టీ మాందాపూర్ -మడూర్ రోడ్డుపై బ్రిడ్జి పై నుండి నీరు ఉధృతంగా మారడంతో బ్రిడ్జి పై నుండి నీళ్లు వెళ్లడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. సూరారం-దరిపల్లి రోడ్డుపై నుండి నీరు వెళ్లడంతో రోడ్డుపై రాకపోకలు బంద్ అయ్యాయి దీంతో అధికారులు రోడ్డుపై తాడుగట్టి సూచిక పెట్టారు. ఎన్ హెచ్ 44వ రోడ్డు వడ్డెర కాలనీ పైనుంచి నీరు ఉధృతంగా వహించడంతో ఈ నీటిలో కారు బోల్తాపడగా, బైక్ పై నుండి ఒక వ్యక్తి నీటిలో మునిగి తీవ్ర గాయాలుగా వీరిని అంబులెన్స్ ద్వారా హాస్పటల్ కు తరలించారు. మడూర్ - ఖాజాపూర్ రోడ్డుపై విద్యుత్ స్తంభం విరిగిపడడంతో విద్యుత్ తీగలు రోడ్డుపై పంట పొలాలపై పడిపోయాయి. సూరారం గ్రామంలో పలు ఇల్లు కూలిపోయాయి. ఖాజాపూర్ గ్రామంలో ఇల్లు కూలిపోయి కమ్మరి శ్రీహరి నిరాశలయ్యారు. గ్రామంలో ఇంటిలోకి నీరు చేరుకోవడంతో నీటిని గిన్నెలతో బయటకు పంపివేస్తున్నారు. ఎక్కడ చూసినా జల ప్రళయమే ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి ప్రత్యేకంగా వారికి నివసించేందుకు ఆశ్రయిస్తున్నారు. ఇక్కడ అధికారులు ప్రజలను కోరుతున్నారు.



### పొంగిన వాగులు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చేర్యాల సిఐ ఎల్ శ్రీను



**చేర్యాల ఆగస్టు28(ప్రజాజ్యోతి):** చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడూరు మరియు చిట్యాల గ్రామాల మధ్య ఉన్న రోడ్డు పైనుండి తాడురు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున తాడూరు చిట్యాల గ్రామ ప్రజలు రైతులు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని మరియు రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు మరియు ఇతర వస్తువులు అడ్డంగా పెట్టి రోడ్డును బ్లాక్ చేయడం జరిగిందని చేర్యాల సీఐ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. చేర్యాల సర్కిల్ పరిధిలోని గ్రామాలలో చెరువులు వంకలు వాగులు నిండి ప్రవహిస్తున్నందున ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు.

### వర్షంతో ఇళ్ళు పూర్తిగా కూలిపాయిన

## వల్లెపు పొశమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలి

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



**గజ్వేల్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి** ఎడతెరిపిలేని వర్షం వలన గజ్వేల్ మండల్ దాచారం గ్రామానికి చెందిన వల్లెపు పొశమ్మ ఇళ్ళు పూర్తిగా కూలిపోయినందున తక్షణ పునరావాసం కల్పించాలని దాచారం గ్రామానికి గురువారం వెళ్ళిన సందర్బంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని కొరారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ పొశవ్వ కు ఇల్లులేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఇందిరమ్మ ఇళ్ళు వస్తదని అశతో ఉండే కాని ఇందిరమ్మ ఇళ్ళకు నిబంధనలు పెట్టడం ములంగా ముందగా పైసలు పైసలు పెట్టి కట్టె స్థోమతలేక ఇళ్ళు కట్టుకొలేదన్నారు. ఇటువంటి కుటుంబాలకు నిబంధనలు లేకుండా ప్రభుత్వమే కట్టివ్వాలని ప్రభుత్వానికి తెలియచేశారు. ప్రస్తూతానికి పొశవ్వకు తలదాచుకొవడానికి తక్షణ పునారావాసం కల్పించి అదుకొవాలని కొరారు.


## ముంపు బాధితులను ఆదుకోవాలి



**సిద్దిపేట, ఆగస్టు( ప్రజాజ్యోతి):-** వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బి జె పి నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలో చాలా కాలనీలు జలమయమయ్యాయి. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీలలో ఇల్లు లు పూర్తిగా నీటిలో మునిగి పోయాయి. బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, తొడుపునూరి వెంకటేశం, కెమ్మసరం సంతోష్ కొంగర పవన్ లు పలు కాలనీలు పర్యటించి జలదిగ్బంధంలో ఇరుక్కుపోయిన ప్రజలకు సహాయక చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యం వలనే సిద్దిపేటలో ఇలాంటి పరిస్థితి నెలకొన్నదని వారు విమర్శించారు. ఇకనైనా అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, భారీ వర్షంతో పట్టణంలోని కొన్ని ఇండ్లు కూలిపోయాయని, వారికి తాత్కాలిక వసతి కల్పించి, ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాలకు పలు రైలు రద్దు

మిర్జాపల్లి స్టేషన్ మాస్టర్ ప్రసన్న



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** కురుస్తున్న వర్షాలకు పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసినట్లు చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రసన్న బుధవారం తెలిపారు. బిక్నూర్ -తలమడ్ల సెక్షన్ లో సెక్షన్లు ట్రాక్ పైకి ట్రాక్ వరద నీరు చేయడంతో పలు రైళ్లను దారిమళ్లించినట్లుతెలిపారు. కాచిగూడుమెదక్ ట్రైన్ ను, అక్కడంపేట మెదక్ పరిధిలో ముంబై- లింగంపల్లి, ఓఖా రామేశ్వరం, భగత్ కి కోటికాచిగూడ కాచిగూడ, నిజామాబాద్ తిరుపతి (రాయలసీమ) ఎక్స్ప్రెస్ రైలను రద్దు చేశారు. కాచిగూడుమెదక్ ట్రైన్ ను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే స్టేషన్ మాస్టర్ ప్రసన్న తెలిపారు.

ప్రజాజ్యోతి



## మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌లో ఘనంగా వినాయక పూజలు



**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 28 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి సందర్భంగా చందానగర్ డివిజన్‌లోని రాజీవ్ నగర్‌లో భక్తి శ్రద్ధల మధ్య గణపతి పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పూజలు కాంగ్రెస్ నాయకులు మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల్లో స్థానిక కాలనీవాసులు, గంగమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో గణపతి బప్పాను ఆరాధించారు. భక్తులంతా వినాయకుడి ఆశీర్వాదం కోసం ప్రార్థనలు చేసి, పూజ అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ.. గణపతి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సత్సంగం, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి విగ్రహాలను వినియోగించడం అత్యంత ముఖ్యమని, ఇది నీటి కాలుష్యాన్ని తగ్గించగలదని సమగ్రంగా వివరించారు. యువతలో పర్యావరణ అవగాహన పెంపొందించటం ద్వారా భవిష్యత్ తరాల కోసం శుభ్రమైన వాతావరణాన్ని అందించవచ్చని సూచించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మిరియాల ప్రీతం దంపతుల సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాలు సమాజంలో సమగ్ర అభివృద్ధికి సహకరిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలంటరికి లయన్స్ క్లబ్ చేయూత

**– రెండు నెలల జీతం 24 వేల రూపాయలు అందజేసిన కొండ విజయకుమార్**




**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలో గంగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటరిగా విధులు నిర్వహిస్తున్న సీతా రాధిక లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ 2 నెలల జీతం రూ 24 వేల రూపాయలను అందచేయడం జరిగింది. విద్యావాలంటరలీకు ప్రతి నెల స్వచ్చంగా సంస్థలు ముందుకు వచ్చి జీతాలు అందజేయడం జరుగుతుందని ఈ మేరకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. విద్యావాలంటరికీ చేయూత అందించడం కోసం మరిన్ని స్వచ్చంద సంస్థలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ హోప్ ప్రధాన కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మెన్ బసిరెడ్డి మధుసూధన్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ బర్కా మల్లేశ్ యాదవ్, మారం ప్రసాద్, బస్వరాజు, పాఠశాల అమ్మ అదర్శ పాఠశాల చైర్మెన్ భీమమ్మ, ఉపాధ్యాయ కమిటి నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఎఎస్

**– గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన హేమంత్ బోర్ఖడే ఐఎఎస్**





**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** రానున్న గణేష ఉత్సవాల నిమజ్జనానికి అవసరమైన ఆయా ఏర్పాట్లను ముందస్తు ప్రణాళిక తో పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర పరిధిలో పర్యటించి శానిటేషన్ పరిస్థితిని, రోడ్ల స్థితిగతులను, చెరువులను తనిఖీ చేసి ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 07 వరకు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా ఆయా అధికారులు సమన్వయంతో ముందస్తు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రావద్దన్నారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ దుర్గం చెరువు, మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువులను పరిశీలించారు. సాకి చెరువు వద్ద గల బేబీ పాండ్ ను గణేష్ నిమజ్జనం కొరకు సిద్ధం చేయాలని తెలిపారు. గంగారం చెరువు చుట్టుపక్కల నివాసిత ప్రాంతాల్లో డెంగ్యూ కేసులను గుర్తించడం జరిగిందని, నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడు నివేదికను ప్రధాన కార్యాలయం మరియు జోనల్ కార్యాలయలకు పంపాలని తెలిపారు. గంగారం చెరువులో ఉన్న వాటర్ హై సిల్టింగ్ ను యుద్ధప్రాతిపదికన తొలగించాలని, చెరువు నుండి తీసిన గుర్రపు డెక్క తదితర వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని, వారం లోగా పని పూర్తి కావాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. డార్క్ స్పాట్స్ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వినాయక నిమజ్జనం సందర్భంగా విగ్రహాల ర్యాలీ కొనసాగే రహదారులను బాగుండేలా చర్యలు చేపట్టాలని, రోడ్ల పై పాట్ హోల్స్ లేకుండా వెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గణేష్ నిమజ్జన ప్రొసీషన్ రూట్లలో బి టి రోడ్లపై డిడిఎం లేయేర్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో/ ప్రాంతాల్లో భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఎఎస్ తో పాటుగా శానిటేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**






**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి) :** పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్లైన్‌లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు. సమాజాన్ని మార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి లు పాల్గొన్నారు.

## యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి) :** యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్‌ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ప్రారంభం..

**– షాద్ నగర్, పరిగి నియోజకవర్గాల ప్రాంతాలకు నీరు..**



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్‌తో వ్యవసాయం సస్యశ్యామలం చేయుటకు రూ. 20వేల కోట్ల నిధులు కేటాయించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొన్నారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం ఎమ్మెల్యేలు డా .టి రామ్మోహన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో కలసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ షాద్ నగర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ త్వరలో సాకారం కానుందని, పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ పాత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మంజూరు అయినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ డిపిఆర్ సిద్ధం అయినది అని, కావలసిన విధాలుగా నిధులు 20 వేల కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే ప్రకటన చేశారని తెలిపారు. కొందుర్గు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు 2.8 టిఎంసి వరకు మంజూరు అయిందని, ఈ ప్రాంతానికి 4 లక్షల ఎకరాల వరకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తూ ఉదండాపూర్ నుండి కాలువల ద్వారా కేపిఎల్ కి నీళ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కొందుర్గు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కేవలం సాగునీరు కోసమే కాదు త్రాగునీరు లక్ష్యంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని అన్నారు. గోదావరి నది నుండి, ప్రాణహిత, అలాగే కృష్ణ నది నుండి నీళ్ళు వస్తే కేపి 670 మీటర్ల ఎత్తులో కేపిఎల్ ఉంటుందని, దీని ద్వారా వేరే ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు ఇవ్వడానికి సులభంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా ట్రిబుల్ ఆర్ రోడ్డు కు చుట్టు త్రాగునీరు పైప్ లైన్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు పరిగి మార్కెట్ కమిటీ చైర్మెన్ పరశురాం రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ లాల్ కృష్ణ హనుమంతు ముదిరాజ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆంజనేయులు భీమ్ రెడ్డి భరత్ కుమార్ షాద్ నగర్ నాయకులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, రాజు, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కేకే కృష్ణ, వీర్లపల్లి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక మిత్రులకు నమస్కరిస్తూ పత్రిక ప్రకటన

**– సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో జరగబోయే వృద్ధులు వితంతువులు వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయాలి**

**– పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు**

**మోమిన్ పెట్ ఆగస్టు 28 ప్రజాజ్యోతి :** వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ సంబంధించిన చేయూత పెన్షన్లు 2000 నుండి 4 వేలకు పెంచాలని మరియు వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు పెంచాలని పూర్తి అంగవైకల్యం కలవారికి 15వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 9న హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మహా గర్జనను విజయవంతం చేసుకోవడంలో భాగంగా నేడు స్థానిక మోమిన్పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉద్దాల జైపాల్ మాది గారి ఆధ్వర్యంలో వృద్ధులు వితంతులు వికలాంగుల చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ అధినేత గౌరవ శ్రీ మందకృష్ణ మాది గారు సెప్టెంబర్ 9 అల్టిమేట్ ఇవ్వడం జరిగింది . అంతలోగా ఇచ్చిన మాట ప్రకారం పెంచాల్సిన పెన్షన్ పెంచకపోతే జరిగే పరిణామాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యత వహించాల్సి వస్తుందని గత 45 రోజులుగా మందకృష్ణ మాదిగ గారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ దాదాపుగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వృద్ధులు వితంతువులు వికలాంగుల కార్యక్రమాలను ఉద్దేశించి పదేపదే గుర్తు చేయడం జరుగుతుంది అప్పటిలోగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిందిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న విషయం వివరించడం జరుగుతుంది ఈ సందర్భంగా మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఉన్న వికలాంగులను ఉద్దేశించి వారికి 18వ వికలాంగుల మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఎంకతల గ్రామ కమిటీ అధ్యక్షులు మురారి మరియు గొల్ల బంధప్ప బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్దాల జైపాల్ మాదిగ %ఖప్ర్రఆఐ% మండల అధ్యక్షులు మోమిడిపెట్ మండలం



## ప్రమాదకరంగా మారినా రోడ్డు పైనున్న గుంత



**పరిగి, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) :** పరిగి నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి 163 రోడ్డు మధ్యలో గుంత పడి ప్రమాదకరంగా మారింది. గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు పరిగి నుండి హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారిలోని బజాజ్ ఆటో షోరూమ్ దగ్గర రోడ్డు పై భారీ గుంత ఏర్పడింది. ఇది వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. గుంత రోడ్డు మధ్యలో వున్నందున వాహనదారులు గుంత ను తప్పించుకోవడానికి ప్రయత్నించినా ప్రమాదమే అని పలు గ్రామానికి చెందిన వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో లోతైన గుంత పడటంతో రాత్రి వేళల్లో కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు రోడ్డు పై ప్రవహించే సమయంలో ఈ గుంత కనిపించక పోవడంతో వాహనాలకు కు కూడ నష్టం కలుగునట్లు చుట్టు నున్న దుకాణ దారులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని వారు కోరారు.

## ఏటీసీలో అత్యధికంగా ప్రవేశాలు చేపట్టాలి

**– అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 28(ప్రజాజ్యోతి) :** ఏటీసీల్లో అత్యధికంగా యువతకు ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏటీసీలలో కోర్సులు ప్రారంభమవుతున్న క్రమంలో గురువారం కలెక్టర్ ఛాంబర్ లో ఏటీసీలు తెలంగాణ యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ సంస్థలు, ఏటిసి అంటే ఏమిటి? అనే గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. యువత ఉపాధి అవకాశాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. తాండూర్, వికారాబాద్, మోమిపేట్ లలో అత్యధిక నైపుణ్యతతో కూడిన శిక్షణలో ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ఉద్యోగం చేయాలన్న ఆసక్తి, ఆర్థికంగా అత్యంత స్థాయికి చేరుకోవాలని కలలు కంటున్న యువతకు ఏటీసీలు ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. అత్యాధునిక మిషనరీలతో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఆగస్టు 30 వరకు ఏటీసీలో ప్రవేశాలకు అవకాశముందని ఇలాంటి మంచి సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గోడ ప్రతి ఆవిష్కరణలో టి-గెట్ వైస్ చైర్మన్ సరిత, ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి ఎస్.ఏ. సుభాన్, ట్రైనింగ్ ఆఫీసర్ సరోష్ తదితరులు ఉన్నారు.

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



**తాండూర్ ఆగస్టు 28 ప్రజా జ్యోతి :** గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని పెద్దేముల్ మాజీ జడ్పిటీసీ ఉప్పరి స్వరూప మల్లేశం ప్రత్యేక పూజలు చేశారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో పెద్దేముల్ మాజీ జడ్పిటీసీ ఉప్పరి స్వరూప మల్లేశం, ఏకదంతా వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పరి రమేష్, మంజుల దంపతులు గణనాథునికి మొదటి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశం ఉత్సవ కమిటీ నాయకులు బాల్ రెడ్డి, పద్మారావు, వెంకట్ రెడ్డి, అయ్యపు రెడ్డి, మానిక్ రావు, రవి, రాములు, మహిళలు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**– పర్యావరణ పరిరక్షణకు యువత అడుగులు**



**కూకట్ పల్లి, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి) :** పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ, బిజెవైఎం సీనియర్ నాయకుడు దాసరి అనిష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలానగర్, వినాయక్ నగర్‌లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవడాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా తద్వారా స్థానిక చెరువులు, కాలువలు కలుషితం కాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ పండుగలను పర్యావరణానికి హాని కలిగించకుండా జరుపుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల చెరువులు, కాలువలు కలుషితమవుతున్నాయని, వాటిని ఉపయోగించకుండా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ ఈ మార్పుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకట సేనారెడ్డి, దాసరి సూర్య ప్రకాష్ రెడ్డి, దాసరి చంద్ర ప్రకాష్ రెడ్డి, జక్కిడి చంద్రకాంత్ రెడ్డి, చేతన్ రెడ్డి, ఆర్యన్ రెడ్డి, జెష్విన్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు. ఇదో పరిశుభ్రమైన, సుస్థిరమైన వినాయక చవితి దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

## పార్టీ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం ఇటీవల మృతిచెందగా చిగురుమామిడి



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందేమేకల పరశురాములు బుధవారం వారి స్వగృహంలో కలిసి ఎమ్మెల్యేను పరామర్శించారు.ఈ సందర్భంగా రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కవ్వంపల్లి రాజేశం మృతి చాలా బాధాకరమని,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రారంభమైన వినాయక చవితి వేడుకలు


చిగురుమామిడి ఆగస్టు 27(ప్రజా జ్యోతి) వినాయక చవితి ఉత్సవాలు మండల వ్యాప్తంగా బుధవారం నుండి ఘనంగా



మొదలయ్యాయి.దివి నుంచి దిగివచ్చే బొజ్జ గణపయ్య కోసం ఊరూరా,వాడవాడలా విద్యుత్ బల్బులతో అందమైన మండపాలను ఏర్పాటు చేశారు.వివిధ రూపాల్లో లంబోదరుడి ప్రతిమలతో ప్రతి వీధి కళకళలాడుతోంది.ఈ క్రమంలోనే అన్ని గ్రామాల్లో వినాయక వేడుకల్లో ఏటా ప్రత్యేకంగా నిలుస్తు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.సుందరగిరి గ్రామంలో అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్టించారు.సుందరగిరి లోని మూడో వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంటుంది.ఈ కార్యక్రమంలో భక్తులు నాంపెల్లి వెంకటేష్,జీల సమ్మయ్య,జీల అఖిల్ యాదవ్,జీల సుశాంత్,జీల అనిల్,జీల అజిత్,పత్తెం హన్షిత్ పటేల్,దాసరి రాజు,ప్రసాద్,జీల హర్షవర్ధన్,జీల రిషి,నాంపల్లి సన్నీ,జీల అఖిల్,బట్టు సాయి,జీల అశ్విత్,శ్రీనివాస్,వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాట్నపల్లి గ్రామంలో ఇండ్లలోకి నీరు

చొప్పదండి, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):



వర్ష బీభత్సానికి చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలోని నాలుగో వార్డులో పలు ఇండ్లలోకి నీరు ప్రవేశించింది.వర్షపు నీరు వెళ్లిపోవడానికినిర్మించినటువంటి డ్రైన్లు పూర్తిగా నిర్మించకపోవడంతో మట్టితో ఏర్పాటు చేసిన కందకాలు పూడిపోయి ఇంటి ఆవరణలోకి వర్షపు నీరు ప్రవేశించిందని గ్రామస్తుడు చీకట్ల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.వర్షపు నీరు ఇంటి ఆవరణలోకి ప్రవేశించడంతో సంపు ట్యాంకులు, పశువుల షెడ్లలోకి నీరు ప్రవేశించింది.

సంపు ట్యాంకులలోని నీరు వర్షపు మురికి నీరుతో కలుషితమై వాడకానికి పనికి రాకుండా పోయింది. గ్రామపంచాయతీకి పలుసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని చీకట్ల శ్రీనివాస్ అన్నారు.

## పంది వాగు ఉధృతి: ఇరువైపులా బారికెడ్లు

చొప్పదండి, ఆగస్టు 28(ప్రజా జ్యోతి):



భారీ వర్షాలకు గురువారం చొప్పదండి మండలం ఆర్ణకొండ, రాగంపేట గ్రామాల మధ్య పంది వాగు ఉధృతి పెరిగింది. దీంతో రోడ్డుపై నుండి నీరు ప్రవహిస్తోంది. పోలీసులు ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి బందోబస్తు నియమించారు. ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వరద ముంపునకు గురయ్యే రోడ్లు, వంతెనల మీదుగా ప్రయాణించవద్దని సూచించారు.

## మున్సిపాలిటీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

చొప్పదండి, ఆగస్టు 28(ప్రజా జ్యోతి): అధిక వర్షాల దృష్ట్యా చొప్పదండి మున్సిపాలిటీలో గురువారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ మేనేజర్ ,ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ,వార్డు అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరం లేనియెడల ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని, శిథిలావస్థలో గల ఇళ్లల్లో నివసించరాదని, అత్యవసర సేవల నిమిత్తం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 లి 7 కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచన**

**జిల్లాలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**

మంథని/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), ఆగస్టు28: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో



అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని, అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో వైభవంగా గణనాధునికి పూజలు

పెద్దపల్లి జిల్లాప్రతినిధి (ప్రజా జ్యోతి) జిల్లా కలేకర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర వారి దేవాలయ కల్యాణ మండపంలో బుధవారం వినాయక చతుర్థి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుటకు గణనాథుడిని టి.ఎన్.జి.వో. ల ఆధ్వర్యంలో సమస్త జిల్లా ఉద్యోగుల పక్షాన టి.ఎన్.జి.వో. సంఘం – పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల జే.ఏ.సీ. ఛైర్మన్ , ఆలయ సంఘం ఛైర్మన్ బొంకూరి శంకర్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది.

మొదటి రోజు పూజకు పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దాసరి వేణు



సతీ సమేతంగా విచ్చేసి పూజలో భాగస్వామ్యులు కావడం జరిగింది. వారితో పాటు టి.ఎన్.జి.వో. సంఘం – పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ, ఉపాధ్యాయుల జే.ఏ.సీ. ఛైర్మన్ , ఆలయ సంఘం ఛైర్మన్ బొంకూరి శంకర్ దంపతులు, వారి కార్యదర్శి పిస్క సత్యనారాయణ దంపతులు నేడు పూజలో భాగస్వామ్యులు కావడం జరిగింది.

ఆలయ ఆస్థాన అర్చకులు రంగాచార్యులు ఈ పూజను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.వో. ల పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి , ఆలయ కోశాధికారి శ్రీకాంత్ సరిత , రాజ్ కుమార్, జిల్లా పంచాయితీ సెక్రటరీ సంఘం అధ్యక్షులు నుశాంత్ రావు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

**అకాల వర్షాలకు ప్రజలు,గొర్రెల కాపర్లు,రైతులు, జాగ్రత్తగా ఉండండి**

**జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్**



తంగళ్ళపల్లి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని, తంగళ్ళపల్లి మండల ప్రజలు,గొర్రెల కాపర్లు,రైతులు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులకు,రైతులకు సూచనలు చెప్పారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దనీ,నీటిలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దనీ, జలపాతాలు, వాగులు, నదులు, చెరువులకు వెళ్లవద్దున్నారు. ఎలక్ట్రిక్ పోల్‌లు, వైర్లను ముట్టుకోరాదు అన్నారు, బట్టలు ఆరేసే ఇనుప వైర్లను తాకవద్దనీ,పురాతన ఇండ్ల దగ్గరగా ఉండవద్దు అన్నారు .చేపల వేటకు వెళ్ళవద్దనీ,తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్

గోదావరిఖని , ఆగస్టు 28(ప్రజా జ్యోతి):



రామగుండం కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గా ఎ.మారుతి ప్రసాద్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో జగిత్యాల, మంచిర్యాల, ఆదిలాబాద్,హుజూర్ నగర్ తదితర మునిసిపాలిటీలలో కమిషనర్ గా పని చేసి గ్రేడ్ -1 మునిసిపల్ కమిషనర్ గా కొనసాగారు.ప్రభుత్వం ఈ నెల 20న జి.ఓ.ఆర్ టి నెం 409 ద్వారా ఆయనను రామగుండం కార్పొరేషన్ కు బదిలీ చేసింది.రామగుండం కార్పొరేషన్ సెక్రెటరీ గా ఎం.ఉమా మహేశ్వర్ రావు,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా పి.వెంకటేశ్వర్లు కూడా ఇటీవల భాద్యతలు స్వీకరించారు.

## పలు కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన గల్ఫ్ సేవ సమితి

జగిత్యాల, ఆగస్టు 28,ప్రజాజ్యోతి జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవ సమితి ఆధ్వర్యంలో టేకుమట్ల రాజేష్ హార్ట్ ఎటాక్ రావడంతో 10,000/- రూపాయలు చెక్కును



సభ్యులు జమ చేసిన 16,000 మొత్తము 26,000/- టేకుమట్ల రాజేష్ కుటుంబ సభ్యులకు అందజేసిన జైన కోసునూర్ పల్లె గల్ఫ్ సేవ సమితి. అలాగే గల్ఫ్ సేవ సమితి సభ్యుడు చొప్పరి గణేష్ మరణించడంతో వారి కుటుంబానికి 30,000 అందించారు.ఎన్నం మల్లారెడ్డి కీ హార్ట్ రావడంతో 10,000/- రూపాయలు చెక్కును సభ్యులు జమ చేసిన 13,000 మొత్తము 23,000/- ఎన్నం మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ గల్ఫ్ సేవాసమితి వారు చేస్తున్న సేవలకు గాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గాడ్ల భూమన్న సుంకు మధుసూదన్ సముద్రాల తిరుపతి కోస్నా మల రెడ్డి ఎన్నో వేణుగోపాల్ రెడ్డి బోరే రమేష్ గడ్డి శంకర్ డోల్ల భూమన్న సాయిని రాజన్న పసి సత్తన్న అల్లే శ్రీనివాస్ మచ్చ సత్తయ్య పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో వినాయక నవరాత్రులు

గొల్లపల్లి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి: గొల్లపల్లి పట్టణంలో వినాయక చవితి ఉత్సవం





ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ పండుగ స్థానిక ప్రజల ఆధ్యాత్మికతను మాత్రమే కాకుండా, సమాజ ఏకతను ప్రతిబింబించే వేదికగా నిలిచింది ఈ వేడుకలను ఆర్య వైశ్య అధ్యక్షుడు అనంతుల భూమయ్య నేతృత్వంలో నిర్వహించారు ఈ ఉత్సవం, సనాతన ధర్మ పరంపరను మరొకసారి జ్ఞాపకం చేసే గొప్ప ఆధ్యాత్మిక సమ్మేళనంగా మారింది ప్రతీ ఆర్య వైశ్య కుటుంబం నుండి కనీసం ఇద్దరు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని తీసుకున్న తీర్మానం ప్రకారం ఈ వేడుకను ప్రత్యేకతతో నిలబెట్టింది. ఈ విధానం వల్ల పట్టణంలోని ప్రతి కుటుంబం పండుగలో భాగస్వామ్యమవుతూ, గణపయ్య భక్తి స్ఫూర్తిని కొత్త స్థాయికి తీసుకెళ్లింది.

గణపయ్య విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి హారతులు, భజనలు, వేదపారాయణం వరకు ప్రతి కార్యక్రమం సమాజ సభ్యుల ఉత్సాహభరిత సహకారంతో విజయవంతంగా సాగింది. ఈ ఉత్సవంలలో రోజంతా భక్తి కార్యక్రమాలు క్రమబద్ధంగా నిర్వహించారు ఉదయం విఘ్నేశ్వరుని ప్రతిష్ఠాపన అనంతరం, వేదమంత్రాల నినాదాలతో పూజలు నిర్వహించారు సాయంత్రం సమయంలో భజన బృందాల గానం, చిన్నారుల నృత్య నాటికలు, మహిళల భక్తి గీతాలు వాతావరణాన్ని పవిత్రంగా తీర్చిదిద్దాయి. యువత ఉత్సాహంగా శ్లోకపఠనం, వేదపఠనం పోటీల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. తదుపరి అన్నప్రసాద వడ్డన ఈ పండుగలో మరో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. ప్రతి కుటుంబం తాను వంతుగా వంటచేసి ప్రసాదాన్ని సిద్ధం చేయడం, సమాజం అంతా కలసి పంచుకోవడం ద్వారా భక్తి మాత్రమే కాకుండా ఐక్యత, స్నేహబంధాలను బలపరిచే అందమైన సంప్రదాయం కొనసాగింది. పెద్దలు, చిన్నలు, మహిళలు అందరూ కలసి సమైక్యంగా వంట చేసి వడ్డించడంతో గొల్లపల్లి ప్రజలు నిజమైన గణపయ్య కరుణను అనుభవించారు.మహిళలసపకారం ప్రత్యేకంగా ప్రశంసనీయమైంది. గృహిణులు ప్రతిరోజు పూజా స్థలాన్ని అలంకరించడం, ప్రసాదం సిద్ధం చేయడం, పూజా ఏర్పాట్లలో సహకరించడం ద్వారా తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించారు. వారు పేర్కొన్నట్లుగా "తరతరాలకు సనాతన సంప్రదాయాలను అందించడం మహిళల ప్రధాన భాద్యత. ఈ ఉత్సవం ఆ లక్ష్యాన్ని సాధించే వేదికగా మారింది." పండుగ రోజు చివరి భాగంగా నిర్వహించిన గణపయ్య శోభాయాత్ర పట్టణాన్ని భక్తిరసంతో ముంచెత్తింది. డప్పులు, మేళాలు, భజన బృందాల గానం, యువత భక్తి నృత్యాలతో ఊరంతా గణపయ్య నామస్మరణతో మార్మోగింది. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి గణపయ్యకు స్వాగతం పలికిన దృశ్యం విశేషంగా ఆకట్టుకుంది. ఈ వినాయక చవితి ఉత్సవం గొల్లపల్లిలో కేవలం పండుగ కాకుండా, ఆర్య వైశ్య సమాజం ఏకతను ప్రతిబింబించే పవిత్ర వేదికగా నిలిచింది. సనాతన ధర్మ విలువలను పునరుద్ధరించడం, యువతలో ధార్మిక చైతన్యం పెంచడం, కుటుంబాల మధ్య బంధాలను బలపరచడం ఈ ఉత్సవం సాధించిన ప్రధాన విజయాలు. గొల్లపల్లి పట్టణం ఈసారి జరిగిన వినాయక చవితి ఉత్సవం ద్వారా ఒక ఆధ్యాత్మిక కేంద్రంలా రూపుదిద్దుకుంది. ఆర్య వైశ్యుల ఏకతా శక్తి, భక్తి వైభవం, సనాతన ధర్మ పట్ల కట్టుబాటు ఇవన్నీ కలసి ఈ పండుగను చరిత్రాత్మకంగా నిలబెట్టాయి.

## గణపయ్య ఆశీర్వాదంతో శ్రీరామాలయంలో ఏకతా కాంతి వెలుగులు

గొల్లపల్లి, ఆగస్టు 28, ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీ రామాలయంలో మంగళవారంరోజున 2025 ఆగస్టు 27 వినాయక చవితి మహోత్సవం భక్తి శ్రద్ధలతో, సామూహిక ఏకతా వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు గొల్లపెల్లి గ్రామ ప్రజలందరూ కుల, వర్గ భేదాలు మరిచి, సనాతన ధర్మ పరిరక్షణ అనే ఒకే లక్ష్యంతో ఏకమై, వినాయకుని ఆరాధనలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి కనీసం ఇద్దరు సభ్యులు ఈ వేడుకల్లో భాగమవ్వడం ద్వారా ఉత్సవం ఒక సామూహిక భక్తి వైభవానికి ప్రతీకగా నిలిచింది. సనాతన ధర్మంలో వినాయకుడు విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, శ్రేయస్సు, జ్ఞానం, విజయానికి సంకేతంగా పూజింపబడతాడు.రామాలయంలో



నిర్వహించిన ఈ మహోత్సవం ఆ ధర్మపరమైన విశ్వాసాన్ని నూతన తరం మనసుల్లో బలంగా నాటడమే కాకుండా, సాంప్రదాయ ఆచారాలకు కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఉదయంమంత్రోచ్ఛారణలతో ప్రతిష్ఠ నిర్వహించగా, అనంతరం సాంప్రదాయ వాద్యాల నాదం మధ్య శోభాయాత్రను గ్రామమంతా తిరిపి భక్తులు కీర్తనలు పాడి ఆధ్యాత్మిక స్ఫూర్తి నింపారు.ఈ ఉత్సవం ద్వారా గొల్లపల్లి ప్రజలు ఒక గొప్ప సందేశాన్ని పంచారు. సనాతన ధర్మం కేవలం ఆచారాల సమాహారం కాకుండా, అది ఏకతా, శ్రేయస్సు, సామాజిక స్ఫూర్తి అనే విలువలను కాపాడే జీవన విధానం అని నిరూపించారు. యువతలో పెరుగుతున్న పాశ్చాత్య ప్రభావం, వ్యసనాలు, నిర్లిప్తత వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సామూహిక పండుగలు వారిని తమ మూలాలకు, తమ ధర్మానికి మరలించే మార్గదర్శక దీపంలా నిలుస్తున్నాయి. గొల్లపల్లి రామాలయంలో ఇలాంటి ఉత్సవాలతో గ్రామ సమైక్యతను, ధర్మ పరిరక్షణను కొనసాగించే ఆధ్యాత్మిక వేదికగా నిలుస్తోంది. వినాయక చవితి మహోత్సవం ద్వారా ప్రజల్లో మరింత ఐక్యత, విశ్వాసం, ధర్మభావం పెరుగుతూనే ఉన్నాయనటంలో ఎటువంటి సందేహం లేదు.

## పాము కాటుకు చిన్నారి లోహిత మృతి

### తల్లి మౌనిక పరిస్థితి విషమం

**సత్తుపల్లి, ఆగస్టు28(ప్రజా జ్యోతి):**





పాము కాటుకు ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాకల గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం పాకల గూడెం గ్రామానికి చెందిన గౌరగోపి,మౌనికల కుమార్తె లోహిత (5) బుధవారం రాత్రి భోజనాలు చేసి ఎప్పటిలాగానే అందరూ కలిసి నేలమీద పడుకున్నారు. మధ్య రాత్రి రెండు గంటల సమయంలో కట్లపాము ముందుగా చిన్నారిని కాటు వేసి, తరువాత తల్లి మౌనికను కాటు వేసింది. గమనించి వెంటనే పాముని చంపేసి, చిన్నారిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే చిన్నారి మృతి చెందింది. తల్లి పరిస్థితి విషమంగా ఉండటంతో, ఆమెను ఖమ్మం మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఐదు సంవత్సరాలు చిన్నారి మృతి చెందడంతో పాకల గూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నిధులు మంజూరు చేశారు.. నిర్మాణం మరిచారు

### నేలకొండపల్లిలో అనాథగా మిగిలిన ఎస్సీ బీసీ కాలనీ రోడ్డు నిత్యం నరకయాతన అనుభవిస్తున్న 13వ వార్డు ప్రజలు

**నేలకొండపల్లి, ప్రజాజ్యోతి:**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి మండల









కేంద్రంలోని ఎస్సీ,బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుమారు 30 లక్షల రూపాయలను 360 మీటర్లు విస్తీర్ణంతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించి వచ్చే వర్షాకాలం కల్లా రోడ్డు అందుబాటులోకి రావాలని స్పష్టంగా ప్రకటించినప్పటికీ పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వలన నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు రాకపోకలు సాగించడానికి నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు నిర్మాణానికి ఇద్దరు కాంట్రాక్టర్లు టెండర్లు వేసినట్లు తెలిసింది ఒకరు లోకల్ కాగా మరొకరు నాన్ లోకల్ వ్యక్తులుగా తెలుస్తోంది.ఏప్రిల్ నెల నుండి నేటికీ రోడ్డు నిర్మాణం కాకపోవడంతో నిత్యం బురద మధ్య రాకపోకలు సాగించాల్సి వస్తుందని స్థానికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసింది అంటే రోడ్డు కాలువల జలమయం అవుతూ పాములు తేళ్లు విస్తృతంగా సంచరిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన నిధులను తక్షణమే ఖర్చు చేసి రోడ్డు నిర్మాణం చేయాలని పలువురు కోరుతున్నారు.

## తల్లాడలో ఘనంగా కాంగ్రెస్ నాయకులు రాయల రాము జన్మదిన వేడుకలు..

**తల్లాడ, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి న్యూస్):**

లికాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము జన్మదిన వేడుకలు బుధవారం





తల్లాడ మండలంలో ఘనంగా నిర్వహించారు. తల్లాడ పట్టణంలోని కల్లూరు రోడ్డు, వెలుగు కార్యాలయం సమీపంలోని పీర్ల సావిడి వద్ద, శివాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఆయనకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయల రాము ఇటువంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. తొలుత తల్లాడ పట్టణంలో టపాసులు పేల్చారు. అనంతరం తల్లాడలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కల హరీష్ రెడ్డి, అయినాల నరసింహారావు, బండి బాలసౌరి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పస్తం రామయ్య, గుజ్జర్లపూడి చింటూ, ధూపాటి నాగరాజు, రావుల గోపి గౌడ్, ఖాన్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా మధుబాబు

### పునరావాసం కల్పించి, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటుచేసిన మధుబాబు, యూత్ సభ్యులు

**సత్తుపల్లి, ఆగస్టు28(ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా వస్తున్న





భారీ వర్షాలకు మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల యానాదుల కుటుంబాలు అకస్మాత్తుగా వరదలు రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న గంగారం మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వరద ప్రవాహం కారణంగా కట్టుబట్టలతో రోడ్డుపై ఉండటంతో,వారికి ట్రాక్టర్ ఏర్పాటు చేసి,పునరావాస కేంద్రంగా పాఠశాలను ఏర్పాటు చేశారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులు,కూరగాయలు, బట్టలు ఏర్పాటు చేసి, వారికి తోడుగా యూత్ సభ్యులను అందుబాటులో ఉంచారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంచేలా సకల సౌకర్యాలతో వారికి పునరావాసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి నిర్మాణంలో ఉన్నాయని, వరదరావడంతో, సమస్తం కోల్పోయారని వారికి అండగా నేను ఉన్నానని అభయం ఇచ్చారు. ఈ విధంగా వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల 15 కుటుంబాలు సుమారు 50 మంది ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరద ప్రభావాన్ని స్థానిక ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, సెక్రెటరీ సురేష్ రెడ్డి పరిశీలించారు. వరద బాధితుల పట్ల సేవలను చూసిన గ్రామస్తులు మధుమోహన్ రెడ్డికి మంచి నాయకుడు అని అభినందనలు తెలియజేశారు. యానాదులకు సేవ చేసిన వారిలోకోలగట్ల చెన్నకేశవరావు,కావేటి అప్పారావు,జల్లిపల్లి వాసుదేవరావు,బత్తుల నారాయణ,బండారు మారేష్,యామాల ముత్యాలరావు,ఎస్కే సుభాని,చిన్ని వెంకటేశ్వరరావు,కాలసాని నాగేశ్వరరావు,కోట శ్రీను, కొండపల్లి మహేష్,బెజవాడ మనోజ్,ఓకే చలమారావు, సోయం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండండి ఎమ్మెల్యే రాగమయి

**వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగవద్దు ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** భారీ వర్షాల కారణంగా పట్టణంలోని వేంసూర్ రోడ్, కాకర్లపల్లి,సిద్ధారం రోడ్డు, తామర చెరువు లలో ఎగువ కురిసిన భారీ వర్షాల కారణంగా వరద నీరు రోడ్లపైకి రావటంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆయా ప్రాంతాలను,మున్సిపల్ కమిషనర్ నరసింహాతో కలిసి పరిశీలించారు. జెసిబి సహాయంతో నీటిని పక్కకు మళ్ళించే విధంగా అప్పటికప్పుడే చర్యలు తీసుకొని ఆస్తి నష్టం గానీ, ప్రాణం నష్టం గానీ



జరక్కుండా చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అధికారుల సలహాలతో జాగ్రత్త పడాలని, ఇబ్బంది ఉంటే పునరావాసం ఏర్పాటు చేస్తామని అన్నారు. నిండిన చెరువులు, వాగులు,తడిసిన కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని,వర్షాల పట్ల జాగ్రత్త అవసరమని అన్నారు. గంగారం యానాదుల కుటుంబాలకు పునరావాసం మధుబాబు ఏర్పాటు చేయటంతో 15 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఆమె వెంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,ఆంగోతు రామారావు గఫార్, కొప్పుల నరేందర్ రెడ్డి, హరివిల్లు బ్రదర్స్, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు తదితరులు ఉన్నారు.

## దళిత ఉద్యోగిపై దాడి అమానుషం

**దళితుడ నే కారణంతోనే దాడికి యత్నం**

**దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టి చట్టం నమోదు చేయాలి**

**దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి**

**అల్లాడి పాల్ రాజ్**

**భద్రాచలం టౌన్, ఆగస్టు 28(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగరంలోని నడిబొడ్డున అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ రాజ్ కుమార్ పై అమానుషంగా కొందరు అగ్ర కుల అహంకారులు దాడి చేసి గాయపరిచిన దానిని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఎంసీ కాలనీ జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ నడిబొడ్డున ఉస్మానియా యూనివర్సిటీ కూత వేటు దూరంలో ప్లాట్ నెంబర్ 12/ 13 / 409 అపార్ట్మెంట్లో నివాసముంటున్న రాజకుమార్



అడిషనల్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ ను కుల దుర హంకారి అయిన హౌస్ ఓనర్ కౌసల్య రెడ్డి అతని అనుచరులు ముగ్గురు శ్రీధర్ రెడ్డి పథకం ప్రకారం కాపు కాసి డ్యూటీ నిమిత్తం ఆఫీస్ కి వెళుతున్న దళిత ఉద్యోగి రాజ్ కుమార్ పై విచక్షణారహితంగా దాడి చేసి మొహంపై పిడుగులు గుద్ది 9 కుట్లు పడే విధంగా మృగాళ్ల ప్రవర్తించిన వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇటువంటి దాడులు దళిత ఉద్యోగులపైన జరగటం హేయమైన చర్య అని ఆయన తెలిపారు దళిత ఉద్యోగి పైనే కక్షపూరితంగా వ్యవహరించి వివక్షత చూపించి అతి దారుణంగా గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు ఒక దళిత ఉద్యోగికే రక్షణ లేకపోతే సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిగిన సంఘటన పరిగణలోకి తీసుకొని తక్షణమే దుండగులను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దళితుల పట్ల ఇంకా అగ్రవర్ణాలకి చిన్న చూపు ఉందని వారి చెప్పు చేతుల్లో ఉండేలా ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈ తీరు మార్చుకోకపోతే అగ్రవర్ణాలకు తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు ప్రభుత్వాలు దళితులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని దళితులకు సరైనటువంటి రాజకీయ స్థానం కల్పించలేదని ఆయన వాపోయారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే జరిగిన సంఘటన పై విచారణ చేపట్టి దుండగులపైన ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నమోదు చేసి ఆయన దళిత పక్షపాతి అని నిరూపించుకోవాలని అల్లాడి పౌల్ రాజ్ పేర్కొన్నారు లేని పక్షంలో తెలంగాణ యావత్తు దళిత ఉద్యమాలు లేవ నెత్తు తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వేణు బలరాం జంగం కరుణాకర్ కట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**భద్రాచలం టౌన్, ఆగస్టు 28(ప్రజాజ్యోతి)** భారీ వర్షాల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలిని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజా ఉద్యమ యువ నాయకులు తోకల దుర్గ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు,తీగలకు దగ్గర విద్యుత్ షాక్ గురయ్యే ప్రమాదం ఉందని,పాత ఇళు ,,బలహీన గోడల దగ్గర నిలబడితే వర్షంలో కూలిపోయే ప్రమాదం ఉందని,మునిగిన రహదారుల్లో గుంతలు, మాన్‌హోల్‌లు తెరిచి ఉంటే ప్రమాదం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఫోన్ ఛార్జ్ చేసుకొని, టార్చ్ సిద్ధంగా ఉంచుకోండి అవసరమైనప్పుడు సహాయం పొందవచ్చు అని వర్షంలో ఆడుకోవడం,



సెల్ఫీలు తీయడం మానివేసి భద్రతకే ప్రాధాన్యం ఇవ్వాలని అని ఆయన అన్నారు.సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, ప్రజలందరూ త్రాగునీటి విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రయాణం తప్పనిసరి అయితే తప్ప బయటకి రావాలని, జాగ్రత్తగా వాహనాల వేగం నడపాలని ఆయన సూచించారు.

## చిన్నారి లోహిత మృతికి కూసంపూడి నివాళి

**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చిన్న పాకాలగూడెం గ్రామానికి చెందిన గౌరగోపి, మౌనిక దంపతుల చిన్న కుమార్తె లోహిత (5) కట్ల పాము కాటు కారణంగా చనిపోయిన దురదృష్టకర ఘటన చోటు గురువారం చేసుకుంది. గోపి,మౌనిక దంపతులు తమ పిల్లలతో కలిసి ఇంట్లో కింద నిద్రిస్తుండగా ఇంట్లోకి ప్రవేశించిన కట్ల



పాము తల్లి మౌనిక, ఆమె పక్కన నిద్రిస్తున్న లోహితను కాటు వేసింది చిన్నారి మృతిచెందింది. తల్లి మౌనిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి నివాసానికి వెళ్లి చిన్నారి మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో,అద్దంకి అనిల్, చాంద్ పాషా,దుగ్గిరాల రవి, షేక్ ఖాసీంలు ఉన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి సిఐ శ్రీహరి

**సత్తుపల్లి ఆగస్టు28(ప్రజా జ్యోతి).** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ టి.కిరణ్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున నుండి ఆయన పట్టణ,మండలంలో వరద ఉధృత ఎక్కువ కావడంతో పట్టణంలోని సిద్ధారం రోడ్డు, తామర







చెరువు, చెరుకుపల్లి లో లెవెల్ బ్రిడ్జి, కిష్టారం ఎన్ హెచ్ పలు ప్రాంతాలలో ఆయన పరిశీలించారు. రాకపోకలు సాగించవద్దని, ప్రమాదకరంగా ఉన్న ప్రదేశాలను పరిశీలించి ట్రాక్టర్లను అడ్డుపెట్టి, పోలీస్ సిబ్బందిని కాపలాగా ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల ప్రభావం వలన ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అని, పొంగి పొర్లుతున్న వాగులను దాటే ప్రయత్నం అసలు చేయవద్దు అని, విద్యుత్ స్తంభాలను, తడిసిన స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దని, కరెంటు సంబంధించిన పనులను వాయిదా వేసుకోవాలని తెలియజేశారు. రైతులు తమ వ్యవసాయ మోటార్లను తాకవద్దు అని, పిల్లలను కూడా బయటకు వదలవద్దు జాగ్రత్తగా ఉండటం చాలా మంచిదని, ప్రాణనష్టం జరిగితే ఎవరూ తిరిగి ఇవ్వలేరని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే 100 డయల్ చేసి వివరాలు చెప్పిన,నిమిషాల వ్యవధిలోనే వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తొందరపడి సొంత నిర్ణయాలు తీసుకోవద్దు, ఏదైనా అవసరం ఉంటే అధికారులందరూ అందుబాటులో ఉన్నారు, వారికి తెలియజేసి వారి సహాయాన్ని పొందాలని తెలిపారు.

## పాల్వంచ నారాయణ పాఠశాలలో ఘనంగా వినాయకచవితి వేడుకలు

**పాల్వంచ టౌన్, ఆగస్ట్ 27(ప్రజాజ్యోతి):** పాల్వంచ, ఆగస్టు 26: స్థానిక నెహ్రూనగర్‌లోని నారాయణ





పాఠశాలలో వినాయక చవితి వేడుకలు నారాయణ పాఠశాలల ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో ఘనంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ సిద్ధి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించి, వ్రత సంకల్పం, కలశ పూజ, మహాగణపతి పూజ, ప్రాణ ప్రతిష్ట, షోడశోపచార పూజలను ఆలయాలనూ తలపించే విధంగా నిర్వహించారు. బ్యాండు మేళతాళాల మధ్య పూజా కార్యక్రమం శ్రద్ధాభక్తులతో జరిగింది. ఈ వేడుకలో పాల్గొన్న డీజీఎం రమణా రెడ్డి మాట్లాడుతూ, "నవరాత్రి ఉత్సవాల వంటి పండుగలు భక్తిని పెంపొందించడమే కాక, సమాజంలో శాంతి, ఐకమత్యానికి దారితీస్తాయి. రాగద్వేషాలు వీడి సాన్నిహిత్యం పెరుగుతుంది," అని అన్నారు. ఏజిఎం రాంకీ మాట్లాడుతూ, "ఈ వేడుకలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహం అభినందనీయం. వినాయకుని ఆశీస్సులతో పిల్లలు విద్యాభివృద్ధిలో ముందుకు పోవాలి," అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు దీప్తి, కావ్య, అఖిల, శ్వేతా, ఏవో వీర, పీఈటీ వినయ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఆగస్టు 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక



సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దారు జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు. కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకు గాను దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వే పై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు.అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీవోలను ఆదేశించారు.

## బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

**భద్రాచలం టౌన్, ఆగష్టు 28(ప్రజాజ్యోతి)**

బషీర్ బాగ్ అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర విద్యుత్తు సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ పిలుపునిచ్చారు. బషీర్ బాగ్ అమరవీరుల 25వ



వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ.జె రమేష్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పరిపాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగిందని పెంచిన విద్యుత్ చార్జీ లోపు ఉపసంహరించుకోవాలని, నాడు సిపిఎం పార్టీ మరియు వామపక్ష,ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం జరిగిందని అన్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆ ఉద్యమాన్ని నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీవ్రంగా అనిచేందుకు ప్రయత్నించిందని, భాష్ప వాయు గోళాలు, వాటర్ ఫిరంగిలు, కాల్పులు జరిపి ముగ్గురి ప్రాణాలను పొట్టన పెట్టుకుందని అన్నారు. ఆనాడు జరిగిన ప్రజా ఉద్యమం ఫలితంగా నేటి వరకు విద్యుత్తు చార్జీలు పెంచడానికి ఏ ప్రభుత్వము సాహసించలేదని అన్నారు.. నేడు అదే తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు పెడుతుందని దానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కేంద్ర విద్యుత్ సవరణ చట్టం లో భాగంగానే ఆంధ్రాలో మీటర్లు పెడుతున్నారని, తెలంగాణలో కేంద్ర విద్యుత్ సవరణ చట్ట%శీ% అమలును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర విద్యుత్ సవరణ చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకరించబడతాయని అందుకోసం కేంద్ర విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, కొలగాని రమేష్,ఎస్ భూపేంద్ర రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు.

# సోయా.. గయా..

మొదటిపేజీ తరువాయి..

నష్టపోయారు. కొన్ని చోట్ల వేసిన విత్తనం మొలకెత్తకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరికొన్నిచోట్ల



విత్తనం మొలిచినా పూతా లేదు, ఖాతాలేదు. ఏమాత్రం కాత కాయకపోవడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. గతంలో ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, బోథ్, సొనాల మండల కేంద్రాలలోని వ్యాపారులు అనేక నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లినా అధికారులు ఏమాత్రం పట్టించుకో లేకపోయారు. అనేక ఫిర్యాదులు వచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వందలాది ఎకరాలలో వేసిన సోయా పంట మొలకెత్తకపోవడం, మొలకెత్తిన పూత కాతా కాయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోయారు. ఇటీవల ఇచ్చోడ మండల కేంద్రములోని కోరోమాండ ల్ నుంచి, ఇతర దుకాణాలు నుండి కొనుగోలు చేసి వేలాది రూపాయలు వెచ్చించి విత్తనం కొను గోలు చేసి విత్తినప్పటికీ ఇప్పటి వరకు కూడా మొలకె త్త లేదు. కొందరు రైతులు చేసే ది ఏమీ లేక మరోసారి విత్తనా లు విత్తిన సంఘటనలు అనే కం ఉన్నాయి. మొదట్లో వర్షా లు పంటలకు సరిపడా కురియకపోవడం వల్ల ఆందోళన చెందుతున్న రైతులు కాలం దాటి పోతుందంటూ చేతికొచ్చిన విత్తనాన్నివిత్తి సర్దుకుపోయారు. ఇప్పుడు అధిక వర్షాలతో సతమత మవుతున్నారు. జిల్లాలో కొన్ని చోట్ల సోయా వేస్తే గడ్డి మొలిచిందని, మరికొన్ని చోట్ల వేసిన సోయా ఏపుగా పెరిగినా దానికి పూతా, ఖాతా ఏమాత్రం రావడం లేదని రైతులు ఆ వేదనవ్యక్తం చేస్తున్నారు. సిరికొండ మండలంలోని తు మ్మల్ పాడ్ గ్రామానికి చెందిన రాథోడ్ రవిందర్ తనకున్న రెం డు ఎకరాల వ్యవసాయ భూ మిలో ఇచ్చోడ మండల కేం ద్రంలోని కోరోమాండల్ కేంద్రం లోసోయా కొనుగోలు చేశాడు.

రెండు బ్యాగులు రూ 6,990 రూపాయలకు కొనుగోలు చేసి తుమ్మలపాడ్ గ్రామ సమీపం లో ఉన్న సర్వే నంబర్- 1/53/ 1 లో రెండు

ఎకరాలలో విత్త నం విత్తినప్పటికీ ఇప్పటివరకు మొలకెత్తలేదు. అయితే ఆ రైతు తనకు నకిలీ విత్తనం కట్టబెట్టారని, స్వయానా వ్యవసా



య అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటివరకుఆ షాప్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కేవలం కంటి తడుపు చర్యగా వచ్చి వ్యవసాయ భూమిలో తనిఖీ చేసి వెళ్లిపోయారు తప్ప ఎలాంటి చర్యలు ఇంతవరకు కూడా చేపట్టలేదు. అంటే దీనిని బట్టి అధికారులకు వ్యాపారుల మధ్య ఎలాంటి సత్సంబంధాలు ఉన్నాయో ఇట్టే స్పష్ట మవుతుంది. అధికారులు వ్యాపారులతో మీలాకత్ కావడం వల్లనే విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ రై తులను తీవ్రంగా నష్ట పరుస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆపై ఆసోయావిత్తనం మొలకెత్తక పోవడం భూమి కారణమని చూపుతూ ఓ నివేదిక తయారుచేసి చేతులు దులుపుకోవడం వ్యాపారు నికి అండగా ఉన్నట్లు మ రింత పదును పెడుతోంది.

### గడ్డి మందు పిచికారి చేస్తే ఉన్న పంట ఎండిపోయింది.

ఇటీవల ఇచ్చోడ మండలం లోని గాంధీనగర్ సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో మొలకెత్తిన సోయా పంట లో

గడ్డీ విపరీతంగా పెరిగిపోయిందని, దానిని నివారించేందుకు గడ్డి మందు కావాలని బోరి గామ గ్రామానికి చెందిన ఓ రైతు ఇచ్చోడ మండల కేంద్రంలోని




ఓ వ్యాపారి వద్దకు వెళ్ళి గడ్డి మందు కొనుగోలు చేసి దానిని సోయా పంట పై పిచికారి చేశా డు. తెల్లవారే సరికి గడ్డకి బదు లు సోయా పంట పూర్తిగా ఎం డిపోయింది. దీంతో ఆరైతు తీ వ్రంగా నష్టపోయాడు. వ్యవసా య అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించు కోలేకపోవడంతో మిన్నకుండి పోయాడు. గడ్డి మందు అని చెప్పి నకిలీ మందు ఇవ్వడం వల్ల సోయా పంట పూర్తిగా ఎండిపోయిందని ఆందోళన చెందిన ఆ రైతు స్థానిక వ్య వ సాయ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ దీనిపై కూడా ఇప్పటివరకు అధికారులలో ఎలాంటి స్పందన కనిపించలేదు. పోలీస్ స్టేషన్ కు వెళ్లేందుకు సి ద్ధం అవుతున్న ఆ రైతును వెం టనే ఆ వ్యాపారి ఎండీపోయి న పంట విత్తనం ఖరీదు మా త్రం చెల్లించి చేతులు దులుపు కున్నాడు. అంటే విత్తనాలతో పాటు పురుగు మందులు కూ డా నకిలీవి విక్రయిస్తున్నప్పటి కీ అధికారులు పట్టించుకోలేక పోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. నిషేధిత గడ్డి మందులు సైతం ఈ ప్రాంతంలో విచ్చల విడిగా విక్రయిస్తున్నారు. ఈ నిషేధిత గడ్డి మందు సేవించి పలువురు యువకులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు కూ డా జరిగాయి. జిల్లాలో ఎక్కడ లభించని విధంగా ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, బోథ్, సొనాల, బేల, భీంపూర్ తదితర మహారాష్ట్ర సరిహద్దు మండలకేంద్రాలలో విచ్చల విడిగా ఈ నకిలీ విత్తనాలతో పాటు నకిలీ క్రి మిసంహారక మందులు, నిషేధిత గడ్డి మందులు బహిరంగంగా విక్రయిస్తూ సొమ్ము చేసు కుంటు న్నారు. అయినా అధికారులు గానీ, పోలీసులు గాని పట్టించు కోలేక పోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పోలీసులు ఒక వైపు, అధికారులు మరో వైపు దూకుడుగా వ్య వహరించి ఆ తర్వాత మౌనంగా ఉండి పోయారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వర్షాలు అధికంగా కురియడం వల్ల ఒక వైపు ఆందోళ

న చెందుతున్న తరుణంలో ఈ కల్తీ, నకిలీ విత్తనాలు, నకిలీ క్రిమీసంహారక, నిషేధిత గడ్డి మందులు వ్యాపారులు అతి జాగ్రత్తగా వహిస్తూ వెలికి తీస్తూ విక్రయిస్తున్నారు.అయినా పోలీసులు, అధికారుల దూకుడు ఆగి పోయిన తర్వాత వ్యాపారులు చాకచక్యంగా వ్యవహరిస్తూ బయటకుతీసి విచ్చలవిడిగా రైతులకు అంట కడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో విచ్చల విడిగా ఈ నకిలీ విత్తనాలు, క్రిమీ సంహారక, నిషేధిత గడ్డి మందులు విక్రయిస్తున్నప్పటికీ అధికారులు, పోలీసులు అటు వైపు కన్నెత్తి చూ



డకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరుగుతున్నఅన్యాయం పై ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నెత్తిన చేతులు పెట్టుకొని విచారణ వ్యక్తం చేస్తున్నారు. దేశానికి వెన్నముక లాంటి వాడు అని గొప్పలు చెప్పుతున్న పాలకులు కూడా రైతుల ఆవేదనను, రైతుల నష్టాలను పట్టించుకోక పోవడం వల్ల వారు ఆవేదనకు గురి అవుతున్నారు. అధిక వర్షాలు కురియడం ఒకవైపు రైతులను తీవ్రంగా కుంగ దీస్తున్నప్పటికీ మరో వైపు నకిలీ విత్తనాలు, నకిలీ, నిషేధిత మందులు రైతులను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా అధి కారులు, పాలకులు, స్పందించి ఈ నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డి మందులు, నకిలీ క్రిమిసంహారక మందుల విక్రయాలపై యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకొని, విక్రయిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవ హరించాలని రైతులు కోరుతున్నారు.

### పంట ఏపుగా పెరిగింది కానీ పూత లేదు ఖాతా లేదు:

ఇచ్చోడ మండలంలోని బోరి గామ గ్రామానికి చెందిన రవి అనే కౌలు రైతు 8 ఎకరాల భూ మిని కౌలుకు తీసుకొని భూమి ని సాగు చేస్తున్నాడు. మండల కేంద్రంలోని ఓ ట్రేడర్స్ దుకాణం నుంచి సోయా బ్యాగులను తీసుకోవచ్చి సోయా వేశాడు. ఇప్పటివరకు సోయా మొక్కల కు ఖాత, పూత రాలేదని బా ధిత రైతు వాపోయాడు. సీడ్స్ కంపెనీ, ట్రేడర్స్ వారికి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి కంపెనీ, స్టేటస్ యా జమానిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధిత కవులు రైతు కోరారు.

## కామారెడ్డి జిల్లాను ముంచెత్తిన వరద

మొదటిపేజీ తరువాయి..

గుంతలుపాడి, తెగిపోవడం జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి పట్టణంలో జి ఆర్ ( గోస్క రాజయ్య ), హౌసింగ్ బోర్డ్ కాలనీలో కార్లు కొట్టుకపోవడం, హైదరాబాద్ ప్రధాన రహదారి రోడ్డు తెగిపోవడం, ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు ఎక్కడికక్కడ వరదల్లో చిక్కుకుపోవడంతో రిస్క్ టీం తో కలిసి పట్టణ సీఐ నరహరి స్వయంగా సహాయక చర్యలో పాల్గొని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దర్శన్ టాక్స్ వెనకాల లక్ష్మి ప్రింటింగ్ ప్రెస్



దగ్గర భారీగా వరదలు రావడంతో బైకులు ఎక్కడికక్కడ ఆగిపోయినాయి, పంచముఖి హనుమాన్ గుడి ముందు నుండి భారీగా వర్షాలు తో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయినాయి ప్రజలకు పోవడానికి కూడా వీలు లేదు పంచముఖి హనుమాన్ గుడి ఎదురుగా నీరు చెరువును తలపించింది. కామారెడ్డి పట్టణానికి ఆనికొని ఉన్న ఉగ్ర వై వృద్ధాశ్రమం వెనకాల గొర్రెలు చిక్కుకుపోవడంతో వాటిని కాపాడడం జరిగింది. ప్రజలను కాపాడేందుకు వెళ్లిన సీఐ నీటిలో కొట్టుకపోగా రిస్కింగ్ సిబ్బంది ఆయనను కాపాడారు.

## భారీ వర్షాలపై పార్టీ శ్రేణులకు కేసీఆర్ ఆదేశం

మొదటిపేజీ తరువాయి..

జిల్లాల్లో వరదలతో నివాసాలు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్యనేతలకు అధినేత ఫోన్లు చేసి ఈ మేరకు అప్రమత్తం చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ వంతుగా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ దిశగా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు అధినేత కేసీఆర్ సూచించారు. ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం పర్యటించింది. రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు.

## ఎన్హెచ్ 44పై రాకపోకలపై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

44వ నంబర్ జాతీయ రహదారి దెబ్బతింది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో అధికారులు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి ఎన్హెచ్ 44 వైపు వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలను మేడ్చల్ చెక్పోస్ట్ వద్ద మళ్లిస్తున్నట్లు- పేర్కొన్నారు. మేడ్చల్ చెక్పోస్ట్, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ఆర్మూర్ మీదుగా ఆదిలాబాద్ వెళ్లాలని గజరావ్ భూపాల్ సూచించారు. పోలీసులకు ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు. దూరప్రాంతాలకు వెళ్లే వారు ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మళ్లింపు మార్గాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ప్రయాణికులకు సహాయం కోసం ట్రాఫిక్ పోలీసులు, హైవే పెట్రోలింగ్ బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి సమీపంలో 44వ జాతీయ రహదారి ధ్వంసమైందని.. దీంతో 25 శాతం రాకపోకలు మాత్రమే జరుగుతున్నట్లు- ఆ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వాహనదారులు మేడ్చల్-రామాయంపేట్-కామారెడ్డి-డిచ్పల్లి మార్గంలో కాకుండా ప్రత్యామ్నాయ దారుల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.

## జనజీవనం ఉక్కిరిబిక్కిరి

మొదటిపేజీ తరువాయి..

భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టు-కుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణశాఖ పేర్కొంది. భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో

సీఎం రేవంత్రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించ నున్నారు. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ- పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు- వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. బుధవారం రాత్రి వరద నీరు అధికంగా రావడంతో అలుగు సమీపంలో కట్ట కోతకు గురి అయిందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. దానితో ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు చెప్పారు. కోతకు గురైన ప్రాంతంలో ఇసుక బస్తాలను వేయిస్తామని పేర్కొన్నారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ

సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టు-కుపోతూ చివరకు చెట్టు-ను పట్టు-కొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి- ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజంపేట మండలంలోని 3 తండాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బీబీపేట మండలంలో 9 మంది యువకులు చెరువు కట్టపై ఇరుక్కు పోయారు.

కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్లోని బుధవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు

- విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన
- కాకతీయ పరిధిలో పరీక్షలు వాయిదా
- డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన

హైదరాబాద్,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- గుర్తించామని ఆయన వెల్లడించారు. ఇంటర్ రెండో సంవత్సరం 13,256 సీట్లు-, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 12,668 సీట్లు-, ఆరో తరగతి 7,543 సీట్లు-, ఏడో తరగతి 5,192 సీట్లు-, ఎనిమిదో తరగతి 3,936 సీట్లు-, తొమ్మిదో తరగతి 2,884 సీట్లు-, పదో తరగతి 3,151 సీట్లు- ఖాళీగా ఉన్నట్లు- వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

## సహాయకచర్యలకు హెలికాప్టర్లు

**ఆర్మీ హెలికాప్టర్లు పంపాలని బండి ఆదేశం**

కరీంనగర్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ




హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.



# నిబంధనలకు నీళ్లు!?

## పూర్తిస్థాయి అనుమతులు లేకుండా లేఅవుట్ల నిర్మాణం!

- ఇరిగేషన్ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా నిర్మాణాలు
- కేవలం హెచ్ఎండీఏ అనుమతితో వెలుస్తున్న లేఅవుట్లు
- కొండకల్ గ్రామంలో లహరి "అమేయ" లేఅవుట్ వివాదం
- చెరువుకు అనుకుని ఉన్న భూమిలో వెలుస్తున్న ప్రాజెక్టులు
- అనుమతి లేకపోయినా మౌనంగా ఇరిగేషన్ అధికారులు!
- హైడ్రా చర్యలు తీసుకుంటున్న వెలుస్తున్న వెంచర్లు!!



హైదరాబాద్(ప్రజాజ్యోతి): శంకర్పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో లహరి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చేపట్టిన "లహరి అమేయ" లేఅవుట్ ప్రాజెక్టుపై సందేహాలు ముదురుతున్నాయి. సర్వే నంబరు 474/1లో అభివృద్ధి జరుగుతున్న ఈ ప్రాజెక్టుకు హెచ్ఎండీఏ ఆమోదం, రెరా నమోదు ఉన్నప్పటికీ, చెరువు పరిసర నియమాలు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేమి వంటి అంశాలు బయటపడినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రాజెక్టు భూమి స్థానిక చెరువుకు అనుకుని ఉంది. మొత్తం భూమిలో దాదాపు 20% చెరువు పరిరక్షణ మండలిలోకి వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త నిర్మాణాలు జరగకూడదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం చెరువులు, సాగు కాలువలకు ఆనుకుని ఉన్న భూములపై లేఅవుట్ అభివృద్ధి చేయాలంటే ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. అయితే ఈ ప్రాజెక్టు ఇంకా ఆ అనుమతి పొందలేదు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ లేఅవుట్ ఆమోదం ఇవ్వడం చర్చనీయాంశమైంది. పత్రాలు సరిగా పరిశీలించకుండానే ఆమోదం ఇచ్చారా? లేక ఒత్తిడి వల్ల క్లియర్ అయిందా? అన్న ప్రశ్నలు లేవుతున్నాయి. స్థానికులు పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ ఇరిగేషన్ శాఖ, హెచ్ఎండీఏ అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ మౌనం ప్రాజెక్టుపై మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది. "అనుమతులు సరిగా లేని ప్రాజెక్టులపై కఠిన చర్యలు తప్పవు" అని ఇటీవల హైడ్రా ప్రకటించింది. చెరువులు, జలాశయాల పరిరక్షణ హైడ్రా బాధ్యతల్లో భాగమే కావడంతో, లహరి అమేయ ప్రాజెక్టు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**ఓ వైపు హైడ్రా చర్యలు తీసుకుంటున్నా అక్రమ నిర్మాణాలు చేపట్టడం ఆగడం లేదు. హైద్రరాబాద్ పరిసర ప్రాంతాల్లో రోజురోజుకి వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కేవలం కొందరు అధికారుల అండదండలతో హెచ్ఎండీప నుండి అనుమతి పత్రాన్ని తెచ్చుకొని ఇష్టారీతిన లేఅవుట్ లను ప్రారంభిస్తు న్నారు. హెచ్ఎండీప అనుమ తితోపాటు ఇరిగేషన్ శాఖ అనుమతులు కూడా తప్పనిస రని తెలిసినా అవేమి పట్టించు కోకుండా విచ్చల విడిగా నిర్మాణాలు చేపట్టుతున్నారు.**

## భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు

### రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు
### తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి
### అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్28(ప్రజాజ్యోతి): భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డందున, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించచారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. కామారెడ్డి, నిర్మల్ వద్ద వరద ప్రవాహానికి కఎ 44 పై రాకపోకలకు ఏర్పడిన అంతరాయం, ట్రాఫిక్ క్లియరెన్స్ పై మంత్రి ఆరా తీసి.. నేషనల్, స్టేట్ హైవేల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్ లో అధిక వర్షాల వల్ల పాడైన రోడ్లు, కల్వర్టుల, ముఖ్యంగా ఇంకా రెడ్ అలెర్ట్ ఉన్న జిల్లాల రోడ్ల వివరాలు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రోడ్లు తెగిన చోట, కల్వర్టులు పొంగిపొర్లుతున్న చోట, వాగులు ఉదృతంగా ప్రవహించే మైనర్ బ్రిడ్జిల వద్ద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని, తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద వర్షాలు తగ్గుముఖం పట్టగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్, ఎలక్ట్రిసిటీ-, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. డైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆర్ అండ్ బి హెడ్ ఆఫీస్ లో కంట్రోల్ సెంటర్ కు వస్తున్న ఫిర్యాదులు, సమాచార వివరాలపై మంత్రి ఆరా తీయగా.. స్టేట్ రోడ్స్ సి.ఈ ఆధ్వర్యంలో షిఫ్టుకు నలుగురు చొప్పున 24 గంటలు మానిటరింగ్ చేస్తున్నట్లు- చెప్పారు. మంత్రి గత రివ్యూలో చెప్పిన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 37 ఆర్ అండ్ బి డివిజన్ల నుండి వివరాలు సేకరణ చేస్తున్నామని, 24 గంటలు అలెర్ట్ గా ఉంటు-న్నామని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మంత్రికి తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్ అండ్ బి పరిధిలోని 37డివిజన్లలో 794 చోట్ల సమస్యాత్మక రోడ్లు గుర్తించామని,అందులో 1039 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 31 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 10 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేశామని ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఆర్ అండ్ బి) మంత్రికి వివరించారు. 356 చోట్లలో కాజ్ వే లు,కల్వర్టులు వరద ప్రవాహం ఉంటే అందులో 289 దారి మళ్లింపు చేసినట్లు- పేర్కొన్నారు. రాకపోకలకు ఇబ్బంది ఉన్న 305 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన 236చోట్ల క్లియర్ చేశామని,మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. మొత్తంగా 206 చోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు, కాజ్ వే,మైనర్ బ్రిడ్జి లు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని ప్రాథమికంగా గుర్తించినట్లు- పేర్కొన్నారు. తాత్కాలిక పునరుద్ధరణకు 53.76 కోట్లు- వరకు ఖర్చు అవుతుందని, శాశ్వత పునరుద్ధరణ కోసం 1157.46 కోట్లు- అవసరమవుతా యని అంచనా వేసినట్లు- పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును అభినందించిన మంత్రి, అలసత్వం వహించకుండా.. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.?? రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆర్ అండ్ బి ఇంజనీర్లు అధిక వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ఫీల్డ్ విజిట్ చేస్తూ..పరిస్థితులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, ఏ రోజుకు ఆరోజు వివరాలు ఉదయం, సాయంత్రం తనకు రిపోర్ట్ చేయాలని మంత్రి స్పష్టం చేశారు.



## సిరిసిల్ల జిల్లా వరద ప్రాంతాల్లో కేటీఆర్ పర్యటన

### వరదనష్టంపై ఆరా తీసిన బిఆర్ఎస్ నేత
### రేవంత్ నీరో చక్రవర్తి అంటూ విమర్శలు

సిరిసిల్ల,ఆగస్టు 28(ప్రజాజ్యోతి): భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే



మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమిక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీ-ఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది..? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు..? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.